# వాస్తవం

ఆదివారం
08.02.2026

డెయిలీ. కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి


## ఆరంభం అదుర్స్

సూర్యకుమార్ అజేయ అర్ధ సెంచరీ
మూడు వికెట్లతో సిరాజ్ విజృంభణ
అమెరికాపై భారత్ విజయం

6లో..



# కాంగ్రెస్‌ని బొందపెట్టాలి

- హామీలతో మోసగించిన ఆ పార్టీని బండకేసి కొట్టాలి
- బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటే.. సెక్యూలర్ పార్టీ బీఆర్ఎస్సే
- బాన్సువాడ ప్రజల ఆత్మగౌరవం తాకట్టు పెట్టిన పోచారం
- దమ్ముంటే పదవికి రాజీనామా చేసి ఎన్నికలకు రావాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్
- బాన్సువాడ, బిచ్కుంద, ఎల్లారెడ్డిల్లో ఎన్నికల ప్రచారం



దమ్ముంటే
పోచారం ఎమ్మెల్యే పదవికి
రాజీనామా చేసి
తిరిగి పోటీ చేసి గెలవాలె

అసెంబ్లీ ఎన్ని కల్లో అనేక హామీలు ఇచ్చి ప్రజల్ని వంచించిన కాంగ్రెస్ పార్టీని మున్సి పల్ ఎలక్షన్లలో బొంద పెట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్ పిలుపునిచ్చారు. ఆరు గ్యారం టీలు, 420 హామీలతో ప్రజలను మభ్యపెట్టి మోసగించిన రేవంత్‌రె డ్డికి దిమ్మతిరిగేలా తీర్పునివ్వాలని కోరారు. బాన్సువాడ ప్రజల ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టి పోచారం శ్రీనివాసరెడ్డి రేవంత్‌రెడ్డి సంకలో దూరారని మండిపడ్డారు. ఆయనకు రోశం, పౌరుషం ఉంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఎన్నికలకు వెళ్లాలని సవాల్ విసిరారు.మున్సి పల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేటీఆర్ శనివారం బాన్సువాడ, బిచ్కుంద, ఎల్లారెడ్డి పట్టణాల్లో పర్య టించారు. మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, హన్మంత్ షిండే, జాజాల సురేందర్‌లతో కలిసి బీ ఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా ర్యాలీలు, కార్నర్ మీటింగ్‌లు నిర్వ హించారు.

4లో..

## ఓటర్లపై సర్వేల ప్రభావం

- పార్టీల చేతిలో సర్వే సంస్థలు
- ప్రజా ఆలోచనను తప్పుదోవ పట్టించే ఎత్తులు
- ఈసీ ముకుతాడు వేస్తేనే మేలు




5లో..

## స్వీడన్ అందగత్తె కావాలా?

అనిల్ అంబానీ-జెఫ్రీ ఎప్‌స్టీన్‌ల మధ్య చర్చ.. నివేదిక వెల్లడి



10లో..

జెఫ్రీ ఎప్‌స్టీన్ డాక్యుమెంట్లలో భారతదేశానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త అనిల్ అంబానీ పేరు కూడా వెలుగు చూసింది. 2017-19 మధ్య ఇరువురి మధ్య బలమైన చర్చలు, భేటీలు కూడా జరిగినట్టు ఎప్‌స్టీన్ నివేది కలు స్పష్టం చేస్తున్నాయి.

## వార్తలతో ప్రజాభిప్రాయాన్ని మార్చగలమా?



5లో..

వినాశ జర్నలిజంతో ప్రమాదమే

## ఫోరెన్సిక్ ల్యాబ్‌లో అగ్నిప్రమాదం..

16లో..

కీలక ఫైళ్లు, 40-50 కంప్యూటర్లు దహనం
కాలిబూడిదైన పేపర్ ఎవిడెన్స్‌లు, ఇతర ఆధారాలు

# బీఆర్ఎస్‌ది 10 ఏళ్ల దోపిడీ చరిత్ర

## ఎవరూ చెరిపేయలేరు

- గోదావరి నీళ్లతో తాండూరు, వికారాబాద్, పరిగి ప్రజల కాళ్లు కడుగుతాం
- రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీలు లోపాయికారి ఒప్పందాలు
- 'బీఆర్ఎస్ ఆఫీస్‌లోనే బీజేపీ నేతలకు టికెట్లు
- నీటి ప్రాజెక్టుల్లో కేసీఆర్ వేల కోట్ల దోపిడీ
- వేల కోట్లు ఖర్చు చేసి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లలోనే కూలిపోయింది
- ఇది బీఆర్ఎస్ నేతల అవినీతికి నిదర్శనం
- సీఎం రేవంత్‌రెడ్డి మండిపాటు

**పరిగి, ఫిబ్రవరి 7:** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ప్రచారం లో భాగంగా వికారాబాద్ జిల్లాలోని కీలక మున్సిపాలిటీ పరిగిలో నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యర్థులపై నిప్పులు చెరిగారు. గత పాల కుల తప్పిదాలను సరిదిద్దుతూ, సంక్షేమమే ధ్యేయంగా తమ రెండేళ్ల పాలన సాగిందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీలు లోపాయికారి ఒప్పందాలు చేసుకున్నాయని రేవంత్ రెడ్డి ఆరోపించారు. 'బీఆర్ఎస్ ఆఫీస్‌లోనే బీజేపీ నేతలకు టికెట్లు ఇస్తున్నారు. ఈ విష యాన్ని తాండూరుకు చెందిన బీజేపీ నేతలే స్వయంగా చెబుతున్నారు' అని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. కేసీఆర్, కేటీఆర్ ఏనాడు స్థానిక సమస్యలను పట్టించుకోలేదని, ప్రజల కష్టాల కంటే తమ రాజకీయ ప్రయోజనాలకే వారు ప్రాధాన్యత ఇచ్చారని రేవంత్ రెడ్డి విమర్శించారు.



### నీటి ప్రాజెక్టుల్లో రూ. వేల కోట్ల దోపిడీ

నీటి ప్రాజెక్టుల పేరుతో గత ప్రభుత్వం భారీ దోపిడీకి పాల్పడిందని సీఎం రేవంత్ ఆరోపించారు. వేల కోట్లు ఖర్చు చేసి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లలోనే కూలిపోయిందని, ఇది బీఆర్ఎస్ నేతల అవినీతికి నిదర్శనమని అన్నారు. గోదావరి నుంచి 300 టీఎంసీలు సద్విని యోగం చేసుకుని ఉంటే 30 లక్షల ఎకరాలకు నీరు అందేదని.. కానీ గోదావరి ముసుగులో నిధులు దోచుకున్నారని మండిపడ్డారు. రంగారెడ్డి జిల్లాకు గోదావరి జలాలు ఇవ్వాలన్న ఆలోచన గత పాలకులకు రాలేదని, తాము గోదావరి నీళ్లతో తాండూరు, వికారాబాద్, పరిగి ప్రజల కాళ్లు కడుగుతామని సీఎం హామీ ఇచ్చారు.

# భూ భారతి రీ సర్వేపై అవగాహన

**ఆర్డీవో జయచందర్ రెడ్డి**

**వాస్తవం : మనోహరాబాద్ :**




మనోహరాబాద్ మండలంలోని కోనాయిపల్లి పిటీ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ భారతి రీ సర్వేపై అధికారులు శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన సదస్సు కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జయచందర్ రెడ్డి,జిల్లా ఏడి కిషన్,ఎమ్మార్వో ఆంజనేయులు,సర్పంచ్ మన్నే కళ్యాణ్ లతో కలిసి పాల్గొని రైతులకు భూ భారతి రీ సర్వే యొక్క ప్రాముఖ్యతను వివరించారు. భూ సమస్యల పరిష్కారా నికి ఈ సర్వే ఎంతో ఉపయోగపడు తుందని,గ్రామస్తులంతా అధికారులకు సహకరించాలని సూచించారు. ఈ కార్య క్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో కౌశిక, రెవెన్యూ ఇన్స్పెక్టర్ దీక్షిత్ ముదిరాజ్, పాలక వర్గ సభ్యులు,రైతులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### డిస్ట్రిబ్యూషన్,రిసీవింగ్ సెంటర్‌ను

# పరిశీలించిన కమిషనర్



**వాస్తవం: పెద్దపల్లి ఆర్ సీ:**

మున్సిపల్ 2వ సాధారణ ఎన్నికల సందర్భంగా తేది 11-02-2026 బుధవారం ఓటింగ్ సందర్భంగా పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ జూనియర్ కాలేజ్ మైదానంలో ఏర్పాటు చెయ్యనున్న డిస్ట్రిబ్యూషన్,రిసీవింగ్ సెంటర్‌ను పరిశీలించి చేయవల్సిన పనులపై మున్సిపల్ సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారి,మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్,మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ సతీష్,వర్క్ ఇన్స్పెక్టర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు,జవాన్లు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామీణ ఉపాధి హామీ పనులపై నిఘా ఏది?

**పనికి రాకపోయినా మస్టర్‌లో హాజర్ వేస్తున్నారంటూ ఆరోపణలు**

**సోషల్ ఆడిట్ అనేది నామ మాత్రమేనా**

**వాస్తవం : మాడుగుల**



మాడుగుల మండలంలోని ఇర్విన్ గ్రామపంచాయతీ మండల్‌లోనే అధికంగా జాబ్ కార్డులు ఉన్న గ్రామం అలాంటి గ్రామంలో ఉపాధి హామీ పనులపై అవకతవకలు జరిగాయి అంటూ ఆరోపణలు వస్తున్నాయి గ్రామానికి చెందిన సీనియర్ మేట్ అన్ని తానై ఇష్టానుసారంగా పనికి రాకపోయినా మస్టర్లో హాజరేసి అవకతవకలు జరుపుతున్నాడని పని సాంక్షన్ కావాలంటే కాసులు కావాల్సిందే అంటున్నాడని ఆరోపణలు వస్తున్నాయి గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ స్థానికంగా ఉండకపోవడమే కారణమని సామాజిక తనిఖీ అంతంతమాత్రంగానే జరుగుతుందని గ్రామసభల ద్వారా ఇది ప్రతి 6 నెలలకు ఒకసారి, రికార్డుల పరిశీలన,క్షేత్రస్థాయి (డోర్-టు-డోర్) తనిఖీలు ప్రజావేదికల ద్వారా, వేతనాల చెల్లింపులు, పనుల నాణ్యత,జాబ్ కార్డుల వివరాలను సమీక్షిస్తుంది. ఉపాధిహామీ సామాజిక తనిఖీ (సోషల్ ఆడిట్)నిధుల దుర్వినియోగాన్ని అరికట్టడం, పనుల నాణ్యతను పెంచడం, కూలీలకు సరైన వేతనాలు అందుతున్నాయో లేదో నిర్ధారించడం. రికార్డుల సేకరణ.గ్రామ పంచాయతీ నుండి పనుల వివరాలు,మస్టర్ రోల్స్, జాబ్ కార్డులు,చెల్లింపుల రికార్డులను సేకరించడం. క్షేత్రస్థాయి తనిఖీ సామాజిక తనిఖీ బృందం (విలేజ్ రిసోర్స్ పర్సన్స్) ప్రతి ఇంటికి వెళ్ళి కూలీలను కలిసి, రికార్డులతో సరిపోల్చడం.ప్రజావేదిక మండల స్థాయిలో గ్రామసభ నిర్వ హించి,తనిఖీ నివేదికను ప్రజల ముందు ఉంచడం సమస్యలపై బహిరంగ చర్చ జరపడం. సోషల్ ఆడిట్ నివేదికలను, మండల అధికారులు (ఎంపీడీఓస్) పరిశీలించి, అవసరమైన చర్యలు (ఏటీ ఆర్) తీసుకుంటారు. అక్రమాలు జరిగినట్లు తేలితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారు. కానీ ఇలా ఎక్కడ జరగడంలేదని నామమాత్రంగానే సామాజికతానికులు చేపడుతున్నారని క్షేత్రస్థాయిలో అధికారులు చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

### టెక్నికల్ విద్యతో

# విద్యార్థులకు భవిష్యత్తు



**వాస్తవం : లక్ష్మణ చాందా**

లక్ష్మణ చందా మండలంలోని పలు గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు నిర్మల్ పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు అవగాహన సదస్సు నిర్వహించారు. టెక్నికల్ విద్యతో విద్యార్థులకు భవిష్యత్తులో కలిగే లాభాలను వివరించారు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉచిత విద్య అందిస్తున్నామన్నారు పదవ తరగతి పూర్తి చేసిన వారు పాలిసెట్ ఎంట్రెన్స్ ద్వారా ఎంపిక చేయబడిన వారు మూడు సంవత్సరాల కోర్సు తర్వాత డిప్లమా సర్టిఫికెట్ పొందుతారు. భవిష్యత్తులో డిప్లమా సర్టిఫికెట్ ద్వారా ప్రభుత్వ మరియు ప్రైవేటు ఉద్యోగాలను పొందేందుకు అవకాశం ఉంటుంది అని కళాశాల అధ్యాపకుడు విజయ్ కుమార్ తెలిపారు.

# వార్డ్ అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం

**ఇంటింటి ప్రచారంలో కొక్కుల బాలకృష్ణ ( రాజు)**



**వాస్తవం : వేములవాడ ఆర్ సి ఇంచార్జ్**

వేములవాడ మున్సిపల్ పరిధిలోని 25వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి కొక్కుల బాలకృష్ణ( రాజు) గెలుపే లక్ష్యంగా శనివారం గడప గడపకు ప్రచారం చేస్తూ ఒక్కసారి అవకాశం ఇస్తే ప్రజా సేవకుడిగా పని చేసే అవకాశాన్ని కల్పించాలని అభ్యర్థిస్తూ ప్రతి ఓటరు ఇంటిలో మనిషిలా మెదులుతూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా యువకుడు విద్యావంతుడైన సేవాగుణం గల బాలకృష్ణ మాట్లాడుతూ.. వార్డు ప్రజలు ఒక్కసారి అవకాశం ఇస్తూ ఆశీర్వదించి చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే వార్డును అభివృద్ధిలో నిలబెడతానని పిలుపునిచ్చారు .వార్డులో ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉంటానన్నారు.

# పెద్దపల్లి మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

**ఎమ్మెల్యే విజయరమణారావు**

**వాస్తవం : పెద్దపల్లి ఆర్సీ:**



మున్సిపల్ ఎన్నికల వేళ పెద్దపల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరందుకుంది. పట్టణంలోని 2వ పాస్తాం లక్ష్మి వార్డు, 8వ ఎరుకల కల్పన వార్డు, 9వ ఎండీ నాదీమ్ వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయరమణా రావు ఇంటింటి ప్రచారం నిర్వహించి, చేతి గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. అదే సమయంలో వివిధ కూడళ్లలో రోడ్డు షోలు, కార్నర్ మీటింగ్‌లు నిర్వహిస్తూ ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పెద్దపల్లి పట్టణం అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టణాభివృద్ధి కోసం కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చామని తెలిపారు. పెద్దపల్లికి ఆర్టీసీ బస్ డిపో తో పాటు బైపాస్ రోడ్డు మంజూరు చేయించామని, ప్రధాన రహదారుల అభివృద్ధితో పాటు వీధుల్లో సిమెంట్ రోడ్లు, మురికి కాలువల నిర్మాణం చేపట్టామని పేర్కొన్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులు సాగుతున్నాయని, వాకర్స్‌కు అనుకూలంగా మైదానాల అభివృద్ధి జరుగుతోందని తెలిపారు. పట్టణంలోని అన్ని వాడలకు తాగునీటి సౌకర్యం కల్పించామని, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ, తొమ్మిది రోజుల్లోనే రైతు భరోసా నిధుల జమ వంటి సంక్షేమ చర్యలను గుర్తు చేశారు. ఆరోగ్య శ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నామని తెలిపారు. ఓట్ల కోసం మాత్రమే వచ్చే బీఆర్ఎస్, బీజేపీలను ప్రజలు తిరస్కరించాలని, ఈ నెల 11న జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్న

# మీ ఓటుతో బలమివ్వండి

### ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్





వాస్తవం : వేములవాడ


వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ, పట్టణ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని, మీ ఓటుతో బలమిచ్చి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.వేములవాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ 1 వార్డు సంగ హనుమవ్వ,2 వార్డు లింగంపల్లి జ్యోతి, 3 వార్డు గుడిసె సంతోష్‌లకు మద్దతుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ శనివారం ప్రచారం ఎన్నికల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ గడప గడపకు తిరుగుతూ గత రెండు సంవత్సరాలుగా నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.చేతి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను విప్ అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అభ్యర్థులు పాల్గొన్నారు.

## శ్రీ భీమేశ్వర స్వామికి

# పట్టువస్త్రాల సమర్పణ

### శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారికి సారె





వాస్తవం : వేములవాడ

ఆరు సంవత్సరాలుగా కొనసాగుతున్న శ్రీ రాజరాజేశ్వరి సేవా సమితి భక్తి కార్యక్రమంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీ రాజరాజేశ్వరి సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం శ్రీ భీమేశ్వర స్వామి వారికి పట్టువస్త్రాల సమర్పణ, బద్ది పోచమ్మ అమ్మవారికి సారె సమర్పణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్య క్రమం గత ఆరు సంవత్సరాలుగా నిరంతరంగా కొనసాగుతూ వస్తుండటం విశేషం.ఆలయ సంప్రదాయాలను, ఆచా రాలను కాపాడుతూ సేవా సమితి సభ్యులు ఈ పుణ్యకార్యా న్ని నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా ఆలయంలో దేవస్థా నం కార్యనిర్వాహక అధికారిఎల్ రమాదేవి పాల్గొని స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట ఆలయ ఏఈఓలు శ్రావణ్ కుమార్, అశోక్ కుమార్, సీనియర్ అసిస్టెంట్లు ఎడ్ల శివ సాయి, పురాణ వంశీ మోహన్ శర్మ, అకౌంట్స్ విభాగానికి చెందిన హార్ద్వేర్ ఆగమ రావు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీధర్ గెలుపే లక్ష్యం..

# 24వ వార్డులో వికాస్‌రావు ప్రచారం

**-మహిళల సంక్షేమం మోదీతోనే సాధ్యం**

**-పట్టుదల కలిగిన వ్యక్తిని గెలిపించండి: డాక్టర్ వికాస్**

వాస్తవం : వేములవాడ



మున్సిపల్ ఎన్నికల పోరులో 24వ వార్డు రాజకీయం ఆసక్తికరంగా మారింది. బిజెపి అభ్యర్థిగా బరిలో ఉన్న రాపెల్లి శ్రీధర్ విజయమే లక్ష్యంగా శనివారం బిజెపి వేములవాడ నియోజకవర్గం ఇన్చార్జ్ డాక్టర్ చెన్నమనేని వికాస్ వార్డులోని ప్రతి గల్లీలో పర్యటిస్తూ గడప గడపకు ఓటర్లను ఆత్మీయంగా పలకరించారు.ప్రచారంలో భాగంగా వికాస్‌రావు మాట్లాడుతూ.. ప్రధాని మోదీ మహిళల గౌరవం కోసం 'ఆపరేషన్ సింధూర్' వంటి కార్యక్రమాలతో అండగా నిలిచారని గుర్తు చేశారు. అదే విధంగా 24వ వార్డు మహిళలందరూ 'ఆపరేషన్ శ్రీధర్' చేపట్టి, రాపల్లి శ్రీధర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. శ్రీధర్ మొండి పట్టుదల గలవాడని, ఏదైనా పని కావాలంటే పట్టుబట్టి సాధించే కార్యశీలి అని కొనియాడారు.శ్రీధర్‌కు ఒక్క అవకాశం కల్పిస్తే వార్డు ప్రజలకు మెరుగైన మినరల్ వాటర్ సేవలు అందిస్తారని, మీలో ఒక్కడిగా ఉండి సమస్యలు పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దే సత్తా ఆయనకు ఉందని, గతంలోఆయన చేసిన సేవలు అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం సనుగుల గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఇటీవల పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో శనివారం సనుగుల గ్రామ పంచాయతీ సర్పంచ్ బొడిగె లావణ్య- అనిల్ గౌడ్ చేతుల మీదుగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కట్కూరి ముఖేష్ మాట్లాడుతూ ఆటలు శారీరక ధారుడ్యాన్ని మానసిక ఉల్లాసాన్ని, క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించేలా ఉండాలని, గెలుపు ఓటములను సమానంగా తీసుకునేలా బహుమతులు పొందటం కోసమే ఆటలు ఆడటం కాకుండా స్నేహ భావాన్ని జాతీయ సమైక్యత భావాన్ని పొందేలా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ శనిగరపు స్వామి, ఆదర్శ యూత్ ప్రెసిడెంట్ యాస సుదర్శన్, ఉపాధ్యాయులు మేకల పద్మ, కోరెపు శ్రీనివాస్, నాతరి నాగమణి, చింతల హరిష్మ, ఎగోళం మాదవి, యాస నవ్య, తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపు ప్రక్రియను సమన్వయంగా చేసుకోవాలి

**అన్ని కౌంటింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి**

**జిల్లా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)



మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 13 న మున్సిపల్ ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా జరిగేలా అధికారులు సమన్వయం చేసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లాఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ సూచించారు.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కౌంటింగ్ విధులపై ఆర్ఓలు, ఏఆర్ఓలు, కౌంటింగ్ సూపర్ వైజర్లు, అసిస్టెంట్లు, తహసీల్దార్లు, ఎంపీడీఓలకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించగా, జిల్లా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ హాజరై మాట్లాడారు.కౌంటింగ్ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఓట్ల లెక్కింపు తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సిరిసిల్ల, వేములవాడలోని సి నారాయణ రెడ్డి కళా మందిరంలో కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. కౌంటింగ్ రోజున ముందుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కించాలని సూచించారు. అనంతరం వార్డుల వారీగా ఓట్లు లెక్కించాలని, రౌండ్ల వారీగా పూర్తి అయిన తర్వాత ఏజెంట్ల సంతకాలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అనుమతి ఉన్న అధికారులకు మినహా ఎవరికీ మొబైల్ ఫోన్లు కౌంటింగ్ కేంద్రాల్లోకి తీసుకువెళ్ళ కూడదని స్పష్టం చేశారు. అన్ని కౌంటింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, ట్రైనింగ్ నోడల్ అధికారి శ్రీనివాసాచారి, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, ట్రైనర్ మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.




**అసెంబ్లీ ఎన్ని కల్లో అనేక హామీలు ఇచ్చి ప్రజల్ని వంచించిన కాంగ్రెస్ పార్టీని మున్సి పల్ ఎలక్షన్లలో బొంద పెట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్ పిలుపునిచ్చారు. ఆరు గ్యారం టీలు, 420 హామీలతో ప్రజలను మభ్యపెట్టి మోసగించిన రేవంత్‌రె డ్డికి దిమ్మతిరిగేలా తీర్పునివ్వాలని కోరారు. బాన్సువాడ ప్రజల ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టి పోచారం శ్రీనివాసరెడ్డి రేవంత్‌రెడ్డి సంకలో దూరారని మండిపడ్డారు.ఆయనకు రోశం, పౌరుషం ఉంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఎన్నికలకు వెళ్లాలని సవాల్ విసిరారు.**

# కాంగ్రెస్‌ను బొంద పెట్టాలి

- హామీలతో మోసగించిన ఆ పార్టీని బండకేసి కొట్టాలి
- బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటే.. సెక్యూలర్ పార్టీ బీఆర్ఎస్సే
- బాన్సువాడ ప్రజల ఆత్మగౌరవం తాకట్టు పెట్టిన పోచారం
- దమ్ముంటే పదవికి రాజీనామా చేసి ఎన్నికలకు రావాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్
- బాన్సువాడ, బిచ్కుంద, ఎల్లారెడ్డిల్లో ఎన్నికల ప్రచారం





**బాన్సువాడ,ఫిబ్రవరి 7:** అసెంబ్లీ ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి ప్రజల్ని వంచించిన కాంగ్రెస్ పార్టీని మున్సిపల్ ఎలక్షన్లలో బొంద పెట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలతో ప్రజలను మభ్యపెట్టి మోసగించిన రేవంత్‌రెడ్డికి దిమ్మతిరిగేలా తీర్పునివ్వాలని కోరారు. బాన్సువాడ ప్రజల ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టి పోచారం శ్రీనివాసరెడ్డి రేవంత్‌రెడ్డి సంకలో దూరారని మండిపడ్డారు.ఆయనకు రోశం, పౌరుషం ఉంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఎన్నికలకు వెళ్లాలని సవాల్ విసిరారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేటీఆర్ శనివారం బాన్సువాడ, బిచ్కుంద, ఎల్లారెడ్డి పట్టణాల్లో పర్యటించారు. మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, హన్మంత్ షిండే, జాజాల సురేందర్‌లతో కలిసి బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా ర్యాలీలు, కార్నర్ మీటింగ్‌లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్, బీజేపీలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. అసంబద్ధ హామీలతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను తీవ్రంగా వంచించిందని కేటీఆర్ మండిపడ్డారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి ప్రజలను మోసం చేశాడని విమర్శించారు. ఫ్రీ బస్సు పథకం ఒక్కటే అమలు చేస్తున్నారన్న కేటీఆర్.. మహిళలు అది కూడా వద్దనే పరిస్థితికి తీసుకొచ్చారన్నారు. ఆడబిడ్డ పెండ్లికి రూ.లక్ష చెక్కుతో పాటు తులం బంగారం ఇస్తామన్న రేవంత్‌రెడ్డి ఎంత మందికి ఇచ్చాడని ప్రశ్నించారు. బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటేనని, రెండూ కలిసి బీఆర్ఎస్‌ను తొక్కడానికి పని చేస్తున్నాయని కేటీఆర్ మండిపడ్డారు. మీరెన్ని కుట్రలు చేసినా తెలంగాణలో కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు. ఢిల్లీలో చౌకీదారు అంటూ మోడీని రాహుల్ గాంధీ విమర్శిస్తే, అ రాష్ట్ర ముఖ్యమంత్రి మోడీని బడేభాయ్ అని కితాబు ఇస్తాడని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీజేపీలను నమ్మి మోసపోవద్దని కోరారు. కేసీఆర్ కులమతాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. నిజమైన సెక్యూలర్ పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు.

**ఎల్లారెడ్డి ఇజ్జత్ తీసిన మదన్‌మోహన్**

రూ.100 కోట్లు కావాలని ప్రపంచ బ్యాంక్‌కు లేఖ రాసి ఎమ్మెల్యే మదన్‌మోహన్ ఎల్లారెడ్డి ఇజ్జత్ తీశాడని కేటీఆర్ ఎద్దేవా చేశారు. అమెరికాలో చదువుకున్న మదన్ మోహన్ ఇక్కడ ముఖ్యమంత్రి నిధులు ఇస్తలేడని చెప్పి ప్రపంచ బ్యాంక్‌కు ఉత్తరం రాసిండు. దానికి ప్రపంచ బ్యాంక్ బదులిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరం రాస్తే నిధులు ఇస్తామని, ఇది కూడా మీకు తెలియదా? అని తిరుగు ఉత్తరం రాసిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తానని మదన్‌మోహన్ 30 నవంబర్ 2023 నాడు ప్రజలకు బాండ్ పేపర్ రాసిచ్చాడు. వాటిని అమలు చేశాడా? అని ప్రశ్నించారు. జెమ్స్ బాండ్‌లాగా బాండ్ పేపర్ రాసిన మదన్‌మోహన్ ఓట్ల కోసం వస్తే హామీలపై ప్రశ్నించాలని సూచించారు. ఓటు కోసం వచ్చే ఎమ్మెల్యేను ఉతికి ఆరేయాలని కోరారు.

**పోచారంపై నిప్పులు..**

బీఆర్ఎస్ పాలనలో రూ.వేలాది కోట్లను మంజూరు చేసి బాన్సువాడను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌దేనని కేటీఆర్ తెలిపారు. బాన్సువాడకు పోచారం చేసిందేమీ లేదన్నారు. పోచారం శ్రీనివాసరెడ్డికి ఐదేండ్లు మంత్రిగా, మరో ఐదేండ్లు స్పీకర్‌గా ఉన్నత పదవులు ఇస్తే, కన్నతల్లి లాంటి బీఆర్ఎస్‌ను వెన్నుపోటు పొడిచాడని విమర్శించారు. తిమ్మాపూర్ వేంకటేశ్వర స్వామి సాక్షిగా చనిపోయే వరకు కేసీఆర్ వెంటే ఉంటానని, తన 40 ఏండ్ల రాజకీయ జీవితంలో ఇలాంటి ముఖ్యమంత్రిని చూడలేదని గతంలో పోచారం మాట్లాడిన వీడియోను కేటీఆర్ ఈ సందర్భంగా ప్రదర్శించారు.గతంలో రేవంత్‌రెడ్డి పోచారంను, ఆయన కుమారులను అచ్చోసిన ఆంబోతులని, ఇసుక, కంకరను దోచుకుంటున్నారని అనరాని మాటలు అన్నారని, అయినా పోచారం తన స్వలాభం కోసం నానా బూతులు తిట్టిన రేవంత్ సంకలో చేరారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దమ్ముంటే ఏ పార్టీలో ఉన్నారో పోచారం బాన్సువాడ ప్రజలకు జవాబు చెప్పాలని అన్నారు. కాంగ్రెస్‌లో చేరిన పోచారం రెండేండ్లలో బాన్సువాడకు ఎన్ని నిధులు తెచ్చాడోచెప్పాలని డిమాండ్ చేశారు. పార్టీ ఫిరాయింపులపై స్పీకర్ విచారణలో తాను బీఆర్ఎస్‌లోనే ఉన్నానంటూ పోచారం జవాబు ఇవ్వడం సిగ్గుచేటని విమర్శించారు. ఏ ముఖం పెట్టుకొని మీరు ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారని ప్రశ్నించారు. దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తిరిగి పోటీ చేసి గెలువాలని సవాలు విసిరారు.

కాంగ్రెస్ పార్టీ ఇచ్చే డబ్బులకు ఆశపడి, ఆ పార్టీకి ఓట్లేస్తే కష్టాలు తప్పవని కేటీఆర్ అన్నారు. దండం పెట్టి చెబుతున్నా.. దయచేసి ఆలోచించండి. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించడం ద్వారా.. మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ఇదే మంచి అవకాశం వచ్చిందని తెలిపారు. బిచ్కుందలో 30 పడకల దవాఖాన నిర్మాణంతో పాటు కమ్మరి చెరువును మినీ ట్యాంకుబండ్‌గా మార్చిన ఘనత బీఆర్ఎస్‌దేనని చెప్పారు. బిచ్కుందలో సెంట్రల్ లైటింగ్ పనులు మంజూరు చేసిన ఘనత తమేదనన్నారు.

నిజాంసాగర్ మండలంలో రూ.500 కోట్లతో నాగమడుగు మత్తడికి శ్రీకారం చుట్టామని గుర్తు చేసిన కేటీఆర్.. 20 శాతం పనులు చేసిన గుత్తేదారు మధ్యలోనే నిలిపివేసి వెళ్లిపోయాడని తెలిపారు. 1100 ఓట్ల స్వల్ప తేడాతో హన్మంత్ షిండే ఓడిపోయినప్పటికీ, జుక్కల్‌కు శాశ్వత ఎమ్మెల్యే ఆయనే అని అన్నారు. బిచ్కుంద మునిసిపా లిటీపై బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తే గోపన్‌పల్లి, దౌల్తాపూర్, కందర్‌పల్లి గ్రామాలను జీపీలుగా మార్చేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యేలు జనార్దన్‌గౌడ్, జడ్పీ మాజీ చైర్మన్లు దఫేదార్ రాజు, విఠల్‌రావు, నేతలు గిర్దావర్ గంగారెడ్డి, దుద్దాల అంజిరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షేక్ జుబేర్, నార్ల రత్నకుమార్, యెలమంచలి శ్రీనివాస్, తానాజీరావ్ పాల్గొన్నారు.

వాస్తవం



# ఓటర్లపై సర్వేల ప్రభావం

● పార్టీల చేతిలో సర్వే సంస్థలు ● ప్రజా ఆలోచనను తప్పుదోవ పట్టించే ఎత్తులు ● ఈసీ ముకుతాడు వేస్తేనే మేలు

**సర్వేలు ఓటర్లను ప్రభావితం చేస్తున్నాయా అంటే అవునేది ప్రస్తుత పరిస్థితి. గడచిన రెండు ఎన్నికల నుండి ఈ ప్రభావం ఎక్కు వగా కనపడుతోంది. నిజానికి ఇది ప్రజాస్వామ్యానికి పెద్ద దెబ్బ అనే చెప్పాలి. గెలిచే పార్టీకే ఓటు వేద్దాం అని,అలా చేస్తేనే ముందు ముందు మనకు పనులు అవుతాయన్న ధోరణిలో ప్రజలు క్రమంగా వెళ్లిపో తున్నారు**




సర్వేలు ఓటర్లను ప్రభావితం చేస్తున్నా యా అంటే అవునేది ప్రస్తుత పరిస్థితి. గడచిన రెండు ఎన్నికల నుండి ఈ ప్రభావం ఎక్కువగా కనపడుతోంది. నిజానికి ఇది ప్రజాస్వామ్యానికి పెద్ద దెబ్బ అనే చెప్పాలి.గెలిచే పార్టీకే ఓటు వేద్దాం అని,అలా చేస్తేనే ముందు ముం దు మనకు పనులు అవుతాయన్న ధోరణిలో ప్రజలు క్రమంగా వెళ్లి పోతున్నారు.ఈ తరహా ధోరణి చదువు రాని వారి కంటే విద్యావంతు లు,మేధా వులు అని చెప్పుకు తిరిగే వారిలో అధికంగా ఉండటం విస్మయంగా కల్గిస్తోంది.ఇందుకు వారి వారి స్వార్థ ప్రయోజనాలు అనేకం.ప్రజలకు ఎవరు మేలు చేస్తారు గతంలో వారు చేసిన సేవలు ఏమిటి,తప్పులు ఏమిటి ముందు ముందు ప్రజలకు మరింత ప్రయోజనాలు చేసే అవకాశాలు ఇటువంటివి బేరీజు వేసుకుని మా త్రమే ఓటు వేసే స్థాయి నుండి ఇలా సర్వేల మీద ఆధారపడి ఓటు వేసే స్థాయికి ప్రజల్ని దిగజార్చి తప్పు దోవ పట్టిస్తున్నారు.

నిజానికి మీడియా సంస్థ లు వారి మైలేజీ పెంచుకో వటానికి సర్వేలు నిర్వహించి వారి ఉనికిని చాటు కోవడా నికి ప్రజల,పార్టీల మెప్పు కోసం తాపత్రయ పడుతుం టాయి.ఇది తప్పుగా పరిగ ణించలేము కానీ రాను రా ను ఈ సర్వేలు ఓటర్ల మీద తీవ్ర ప్రభావం చూపటం తో పాటు ఒక్కోసారి ప్రభుత్వాలు ఏర్పాటు స్థాయికి సర్వేలు ప్రభా వం చూపుతుండటం ప్రజా స్వామ్యానికి పెద్ద మ చ్చలా మారే అవకా శం ఉంది. ఈ కారణంతోనే పీకే లాంటి వారు ప్రైవేట్ సంస్థల ను ఏర్పాటు చేసుకొని సర్వేల పేరుతో ముందుగానే పార్టీల తో లోపాయికార ఒప్పం దాలు చేసుకుంటున్నారు. అలా చేసి ఆఖరకు పార్టీలు ప్రజల్ని ఎలా ఆకట్టుకోవాలి అలా ఎదుటి పార్టీల బలహీన తల్ని అడ్డం పెట్టుకుని ఎలా అధికారం రాబట్టుకోవాలి,ఎలా ప్రజల్ని మభ్య పెట్టాలి అనే అంశాల పై పార్టీల కు సూచనలు ఇస్తూ భారీగా దండు కుంటున్నాయి.నిజానికి ఒక సర్వే చే యాలంటే చాలా ఖర్చుతో కూడు కున్న పని అందులో సందేహం లేదు.అందుకే చాలా మీడియా సం స్థలు ముందుగానే కొన్ని పార్టీలతో ఒప్పందాలు చేసుకొని రుసుము తీసుకొని సర్వేలు నిర్వహి స్తున్నాయి.అటువంటి సర్వేలలో పార దర్శకత ఏ మాత్రమో ప్రజలు ఆలోచిం చుకోవాలి. మనం అనుకున్న నాయకు డిని లేదా పార్టీని అధికారంలో కూర్చో పెట్టగల సత్తా ఉండి కూడా సదరు ఓటరు ఈ సర్వేల మాయలో పడి తన ఉనికిని కోల్పో తున్నాడు .ఇది దేశ ప్రయోజనాలకు విఘాతం కలిగిం చక మానదు.దీనితో విచ్చల విడిగా డబ్బు ఖర్చు పెట్ట గల నాయకులు ,పార్టీలు మాత్రమే అధికారం చేపట్ట గలుగుతు న్నాయి.నిస్వార్థంగా ప్రజలకు సేవ చేద్దామని వచ్చే వారికి అవకాశం లేకుండా పోయింది.

ఈ పరిస్థితి మారాలంటే ఓట ర్లకు సరిఅయిన అవగాహన కల్పించా లి.దురదృష్టవ శాత్తు ప్రజలలోకి వేగం గా సమాచారం చేరవేసే మీడియా సం స్థలే వీటికి కారణమవుతుంటే ప్రజలలో ఇక చైతన్యం తెచ్చేది ఎవరో చూడాలి. స్వయంగా ప్రజలే వీటీమీద కొంత అవగాహన కలిగించుకోవాలి.అలాగే ఎలక్షన్ కమిషన్ ఈ సర్వేలకు ముకు తాడు బిగించాల్సిన అవసరం ఉంది. మీడియా సంస్థలు కూడా సర్వేల కన్నా పార్టీలు వారి సిద్ధాంతాలు,గతంలో వారు పనిచేసిన తీరుపై విశ్లేషించాలి కానీ ఇలా సర్వేలతో ప్రజల్ని తప్పు దోవ పట్టించకూడదని మనవి.

# వార్తలతో ప్రజాభిప్రాయాన్ని మార్చగలమా?

## వినాశ జర్నలిజంతో ప్రమాదమే

నిష్పక్షపాతంగా , ఉన్నది ఉన్నట్లుగా నివేదించడమే జర్నలిజంలో ప్రాథమి క లక్షణం.వ్యవస్థలలోని లోపాలను ఎత్తి చూపాలే తప్ప వ్యక్తులను టార్గెట్ చేసి వారి నాశనం కోరేది పాత్రికే యం ఎంత మాత్రం కాదు.అయితే దురదృష్టవశాత్తు నేడు చాలామంది పాత్రికేయులు తమకు గిట్టని వారి ఎదుగుదలను తగ్గించడానికి జర్నలి జాన్ని ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉప యోగిస్తున్నారు. ఇప్పుడు ప్రజా మీడి యాల స్థానంలో పార్టీలు, వ్యక్తుల మీడియాలు రాజ్యమేలుతున్నాయి. ఇలాంటి మీడియాలకు ప్రజా సమ స్యల పట్టింపు అనవరం. తమకు అనుకూల ప్రభుత్వమో లేక వ్యక్తో పాలకుడైతే ఇలాంటి మీడియాల దృష్టిలో రాయి రత్నంగా కన్పిస్తుంది. మాకు కన్పించే రత్నంలా కన్పిస్తున్న రాయి ప్రజలు, పాఠకులకు కూడా రత్నంలానే కన్పించాలే తప్ప మరోలా ఉండరాదనే జర్నలిజాన్ని ఆయా మీడి యాలు కొనసాగిస్తున్నాయి. అలాగే తమకు గిట్టని నేతనో పాలకులో చేపట్టే ఏ మంచి ఈ మీడియాలకు వినాశనంగానే కన్పిస్తుంటుంది. తమ కు వినాశనంగా కన్పిస్తే మొత్తం ప్రజ లకు, పాఠకులకు అది వినాశనంగానే కన్పించాలనే ధోరణే నేడు కొన్ని మీడి యాలు జర్నలిజం పేరిట చేస్తున్న వికృత క్రీడగా చెప్పవచ్చు. రాజకీయ పార్టీలకు, నేతలకు అభిప్రాయాలు, సవాళ్లు, ప్రతి సవాళ్లు ఉండటం సహజమే. కానీ నేడు పాత్రికేయులే రాజకీయనాయకులకు, పార్టీలకు సవాళ్లు, కౌంటర్లు వేస్తున్నారు. విచిత్రంగా ఈ సవాళ్లు, కౌంటర్లు వేయాల్సింది ఆయా పార్టీలు, రాజకీ య నేతల స్థానంలో నేటి మీడియా లోని పాత్రికేయులు వేస్తున్నారు. ఇదంతా చూసి వీళ్ళు జర్నలిస్టులా? లేక పార్టీల ప్రతినిధులా ? అనే ప్రశ్న సామాన్య పాఠకుల్లో వ్యక్తమవుతోంది. ఉదాహరణకు 'సిఎం రేవంత్ రెడ్డి ఆదివారం నిర్మల్‌లో జరిగిన సభలో ప్రతిపక్ష పార్టీలను ఏకిపారేశాడు'.. ప్రతిపక్షాల హయాంలో అభివృద్ధి కుంటుపడిందని, వారికి అవకాశం ఇస్తే ప్రజలను నట్టేట ముంచారని సిఎం ప్రతిపక్షాలపై ధ్వజమెత్తారు' అనే వార్త విషయంలో స్పందించా ల్సింది..ప్రతిపక్ష పార్టీలు. సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలు లేదా విమర్శలకు సమాధానం చెప్పుకోవా ల్సింది ప్రతిపక్ష పార్టీలు. మొదట సిఎం చేసిన విమర్శలకు ఎంత ప్రాధాన్యత ఇచ్చామో..దానికి కౌం టర్‌గా ప్రతిపక్షాలు చేసే ప్రతి విమ ర్శలకు అంతే ప్రాధాన్యత ఇవ్వాలి. అదే జర్నలిజం. అయితే సిఎం రేవంత్‌కి ఫలాన టీవీ రిపోర్టర్ గట్టిగా కౌంటర్ ఇచ్చాడని, పత్రిపక్ష నేతకు ఫలానా పత్రికా విలేకరి బుద్ధి చెప్పారని ఇలా వార్తలు వినాల్సి రావడం జర్నలిజంలోని వింత, విపరీత పోకడకు అద్దంపడుతోంది. అయితే ముమ్మాటికీ ఇదంతా జర్నలిజం కానే కాదని చెప్పవచ్చు. తాము విన్నది,చూసింది ఉన్నది ఉన్నట్లుగా పాఠకులకు నివేదించడ మనే ప్రాథమిక విధి నుంచి కొన్ని వర్గాలకో, పార్టీల పక్షాన వకాల్తా పుచ్చుకోవడం పార్టీ లేదా వర్గ పాత్రికే యమే అవుతుందే తప్ప ప్రజాపాత్రికే యం ఎంతమాత్రం కాదు. ఇలాంటి మీడియాలకు పాఠకాదరణ కూడా కొన్ని వర్గాల నుంచి మాత్రమే ఉం టుంది. తమకు నచ్చిన, నచ్చని నేతల్నో, పార్టీలనో, వ్యవస్థలనో తమ కలం ద్వారా ఆకాశానికెత్తడం లేదా నేల మట్టం చేయడం రెండూ తప్పే. ఇలాంటి రాతలతో వారు కోరుకునేది ఏంటంటే..తమ రాతలతో ప్రజల ఆలోచనలను, అభిప్రాయాలను మార్చగలం తద్వారా తమ అనుకూల నేతకి మేలు చేసి గిట్టని నేతను మట్టికరిపించవచ్చనే దురుద్దేశ పూరి త వార్తలను కొనసాగించే పక్షంలో పాత్రికేయులు కోర్టు దావాలను ఎదు ర్కొక తప్పదు.అలాంటి విలేకర్లను ప్రోత్సహించే మీడియాలకు పాఠకా దరణ క్రమక్రమంగా తగ్గిపోతోంది. తమకు నచ్చిన నేతకు మేలు చేయ డానికి వార్తల రూపంలోకానీ కథనాల రూపంలో కానీ ప్రజాభిప్రాయాల పేరిట చేసే వ్యాఖ్యానాలతో కానీ విలేకర్లు ఆయా నేతలకు, వ్యవస్థలకు అనుకూల జర్నలిజాన్ని కొనసాగి స్తారు. ఇక తమకు గిట్టని లేదా నచ్చని నేతను లేదా వ్యవస్థను లేదా రాజకీయ పార్టీలను దెబ్బతీయడానికి వార్తలు, కథనాలు, వ్యాఖ్యానాల రూపంలో జర్నలిస్టులు ప్రయత్నిస్తుం టారు. ఈ పద్దతులు చాలా రోజు లుగా ఉన్నాయి. అయితే కొద్దిరోజులు గా మరో కొత్త పద్ధతికి పాత్రికేయులు శ్రీకారం చుట్టారు. తమకు ప్రియమైన నేతకు అనుకూలంగా లేదా తమకు నచ్చని నేతకు వ్యతిరేకంగా తాము చేసే ప్రయత్నాలకు మరింత బలాన్ని చేకూర్చడానికి కొందరు వ్యక్తులను ఆయా మీడియాలు రంగంలోకి దింపుతున్నాయి. ఉదాహరణకు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మహిళలకు ఉచిత బస్సు పథకానికి వ్యతిరేకంగా వార్తలు రాయడానికి ఈ అంశం మీద మాట్లాడటానికి కొందరిని ఆయా మీడియాలు ఎంచుకుని వారితో మాట్లాడించి, ఆ మాటలకు తమ మీడియాల్లో ఎనలేని ప్రాధాన్యత ఇస్తుంటాయి. చూశారా..సీఎం రేవంత్ తీసుకున్న ఫలానా నిర్ణయం తో అంతా నష్టమే జరుగుతుందని ఫలానా మేధావి లేదా నేత అంటు న్నారు అంటూ ఆ అంశానికి రంగు లు,హంగులు అద్ది ఎనలేని ప్రాధాన్య త ఇస్తుంటాయి కొన్ని రకాల మీడి యాలు. అయితే ఇలా బయట కన్పించే వార్తల వెనక ఎలాంటి దురుద్దేశాలు లేవని నమ్మే అయాక పాఠకులు ఇలాంటి వార్తల ఉచ్చులో పడిపోతుంటారు. అంటే తమకు నచ్చని విషయం ప్రజలందరికీ నచ్చ రాదు అనే ఒక దురుద్దేశంతో జర్నలి జం కట్టుబాట్లకు విరుద్ధంగా చేసేది జర్నలిజం ఎంత మాత్రం కాదు. ఈ తేడాని అటు పాఠకులు, ఇటు పాత్రికే యులు గమనించాలి. అదేవిధంగా తమ రాతలతో చేతలతో ప్రజల అభిప్రాయాలను మార్చగలుగుతా మనుకుంటే అంతకన్నా పొరపాటు మరొకటి ఉండదు. ఎందుకంటే పత్రికల రాతలు చేతలతో ప్రజాభిప్రా యం ఎప్పటికీ మారదు. ఉదాహ రణకు ఎన్నికల్లో ఫలానా పార్టీ గెలవ బోతోందంటూ ఎన్నికల ముందు లేదా ఓటింగ్ అనంతరం వివిధ సర్వేలు చేశామంటూ ఆయా అగ్రశ్రే ణి పత్రికలు వేసుకున్న సర్వే ఫలితా ల్లో తొంభై తొమ్మిది శాతం నిజం కాలేదు. అంటే దీనర్థం ప్రజల నిర్ణయాన్ని, అభిప్రాయాన్ని పత్రికలు, మీడియాలు మార్చలేవనేది నిరూపితమైన వాస్తవం.అందుకే పాత్రికేయ వృత్తిలో కొనసాగే పాత్రికేయులు తమ రాతలతో ప్రజల మెదళ్లలో ఆలోచన రేకెత్తించగలి ప్రభుత్వాల్లో కదలిక తెచ్చే విధంగా వార్తలను నివేదించాలే తప్ప వినాశపూరిత జర్నలిజాన్ని కొనసాగించరాదు.

..............................

మానసాని కృష్ణారెడ్డి
9618616110
8074124190

కె.ఆర్ శైలి
రిపోర్టర్/సబ్ ఎడిటర్
వార్త రచన
సబ్ ఎడిటింగ్
తెలుగు కంపోజింగ్
డిటిపి..ఫొటోషాప్
పేజీ మేకింగ్
వెబ్ నిర్వహణ
వీడియో ఎడిటింగ్
ఆంగ్ల అనువాదం
తెలుగు రచన
9618616110
పాత్రికేయ శిక్షణ సంస్థ

# వాంఖడేలో సూర్య వన్ మ్యాన్ షో..

## యూఎస్ఏను చిత్తుచేసిన టీమిండియా

స్వదేశంలో జరుగుతున్న పొట్టి ప్రపంచకప్‌లో అమెరికా ముప్పును గొప్పగా అధిగమించింది టీమిండియా. ప్రధాన ఆటగాళ్లంతా చేతులెత్తేసిన వేళ.. నేనున్నానంటూ సూర్యకుమార్ యాదవ్(84 నాటౌట్) కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. ఒకేఒక్కడి పోరాటంతో గౌరవప్రదమైన స్కోర్ చేసిన భారత్.. అనంతరం బౌలర్ల జోరుతో యూఎస్ఏను 132కే కట్టడి చేసి విజయఢంకా మోగించింది.

### 13 పరుగులకే 3 వికెట్లు

టీ20 ప్రపంచకప్ తొలి పోరులో భారత బౌలర్లు రెచ్చిపోయారు. వాంఖడేలో సిరాజ్(3–29), అర్ష్‌దీప్ సింగ్(2–18)లు వికెట్ల వేటతో యూఎస్ఏ బ్యాటర్లను హడలెత్తించారు. పవర్ ప్లేలోనే వీరిద్దరి పేస్ పంజాకు ప్రత్యర్థి కీలక వికెట్లు కోల్పోయింది. తన రెండో ఓవర్లోనే సిరాజ్ ఓపెనర్ అండ్రీస్ గౌస్ (6)ను ఔట్ చేసి బ్రేకివ్వగా.. అర్ష్‌దీప్ ఓవర్లో మొనాంక్ పటేల్(0) శివం దూబే చేతికి చిక్కాడు. కాసేపటికే సాయితేజ ముక్కనపల్లి(2)ని సిరాజ్ ఔట్ చేసి మూడో వికెట్ అందించాడు. అంతే.. 13 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది అమెరికా.

ఆ తర్వాత మిలింద్ కుమార్(34), సంజయ్ కృష్ణమూర్తి(37)లు క్రీజునంటుకుపోయారు. భారత బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ నాలుగో వికెట్‌కు 58 రన్స్ జోడించిన మిలింద్‌ను వరణ్ ఓవర్లో ఇషాన్ స్టంపౌట్ చేశాడు. అక్షర్ పటేల్ రెండు వికెట్లు తీయడంతో.. ప్రత్యర్థి ఓటమి ఖాయమైంది. ఆఖర్లో శుభం రంజనే (37) మెరుపులు మెరిపించినా సరిపోలేదు. ఆరంభంలో తడబడినా.. సూర్య కుమార్ అర్ధ శతకంతో పుంజుకున్న భారత్.. బౌలర్ల కృషితో 29 పరుగుల తేడాతో గెలుపొందింది.

తొలి పోరులో సూర్యకుమార్ యాదవ్ (84 నాటౌట్) ప్రచండ సూర్యుడిలా ప్రతాపం చూపించాడు. వాంఖడేలో యూఎస్ఏ బౌలర్ల జోరుతో సహచరులు ఆడలేక ఔటైన చోట తానొక్కడే నిలబడి జట్టుకు ఊహించనంత స్కోర్ అందించాడు. వాన్ స్కాల్క్‌విక్(4–25) ఊహించని దెబ్బకొట్టగా 72కే సగం వికెట్లు పడినా.. పవర్ హిట్టర్ల నుంచి సహకారం అందకున్నా ఒంటరి సైనికుడులా చెలరేగాడు సూర్య. ఆఖరి ఓవర్లో.. 4, 6, 6, 4తో జట్టు స్కోర్‌కు 160 దాటించాడు సూర్య.

పవర్ ప్లే చివరి ఓవర్ రెండో బంతికే ఇషాన్‌ను బోల్తా కొట్టించిన స్కాల్క్‌విక్.. ఆ తర్వాత తిలక్ వర్మను ఊరించే బంతితో పెవిలియన్ చేర్చాడు. సిక్సర్ల శివం దూబే (0) సైతం బంతిని ఆడాలా? వద్దా అనుకుంటూ ఆడి నేత్రవల్కర్ చేతికి చిక్కాడు. చూస్తుండగానే



నాలుగు వికెట్లు పడడంతో స్టేడియమంతా నిశబ్దంగా మారింది. రింకూ సింగ్(6), హార్దిక్ పాండ్యా(5)లు సైతం తేలిపోగా.. అక్షర్ పటేల్(14) అండతో సూర్య సమయోచిత ఇన్నింగ్స్ ఆడాడు. 15వ ఓవర్ తర్వాత రెచ్చిపోయిన కెప్టెన్ తనమార్క్ షాట్లతో అలరించాడు. 16వ ఓవర్లో మూడు ఫోర్లు, సిక్సర్‌తో 21 రన్స్ పిండుకున్న మిస్టర్ 360 .. ఆఫ్‌సైడ్ సంధించిన బంతులను లెగ్‌సైడ్ బౌండరీ తరలించి యూఎస్ఏ బౌలర్లను ఆశ్చర్యపరిచాడు. ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్లో వరుసగా 4, 6, 6, 4 బాది ప్రత్యర్థికి 162 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించడంలో కీలకమయ్యాడు టీమిండియా సారథి.




## సిరాజ్ సూపర్ షో....




జట్టులో అనూహ్యంగా చోటు దక్కించుకున్న సిరాజ్ తన విలువను చాటుకున్నాడు. చివరి నిమిషంలో బుమ్రా కూడా దూరం కావడంతో సిరాజ్‌కు తుది జట్టులో చోటు దక్కింది. ఇదే అవకాశంగా మలుచుకుంటూ మూడు వికెట్లతో సిరాజ్ జట్టు విజయంలో కీలకమయ్యాడు. ఓపెనర్ అండ్రియస్ గౌస్(6)ను బోల్తా కొట్టించిన ఈ హైదరాబాదీ..సాయితేజ(2), శుభమ్‌ను ఔట్ చేసి ఆకట్టుకున్నాడు. సిరాజ్ జతగా అర్ష్‌దీప్, అక్షర్ వికెట్లు తీయడంతో అమెరికా లక్ష్యాన్ని అందుకోలేకపోయింది. మిడిలార్డర్‌లో మిలింద్, సంజయ్, శుభమ్ రాణించినా మిగతావాళ్ల వైఫల్యం గెలుపు అవకాశాలను దెబ్బతీసింది.

## వరల్డ్‌కప్‌లో తొలి హ్యాట్రిక్..

### ఒంటిచేత్తో విండీస్‌ను గెలిపించిన షెపర్డ్




టీ20 ప్రపంచకప్‌లో బ్యాటర్ల విధ్వంసానికి బ్రేకులు వేస్తూ హ్యాట్రిక్‌తో రికార్డు నెలకొల్పాడు రొమారియో షెపర్డ్. మెగా టోర్నీ తొలి మ్యాచ్‌లోనే అతడు ఈ ఈ ఫీట్ సాధించాడు. శనివారం ఈడెన్ గార్డెన్స్‌లో స్కాట్లాండ్ బ్యాటర్లను వణికించిన ఈ స్పీడ్‌స్టర్ 17వ ఓవర్లో హ్యాట్రిక్ సాధించాడు. తద్వారా ఈ సీజన్‌లో ఈ మైలురాయితో మొదటి బౌలర్‌గా రికార్డు నెలకొల్పాడు. మొత్తంగా ప్రపంచకప్‌లో హ్యాట్రిక్ తీసిన పదో బౌలర్‌గా షెపర్డ్ చరిత్ర సృష్టించాడు.పదో సీజన్ టీ20 ప్రపంచకప్‌లో వెస్టిండీస్ పేసర్ హ్యాట్రిక్‌తో జట్టును గెలిపించాడు. 183 పరుగుల ఛేదనలో తడబడిన స్కాట్లాండ్‌ను చావు దెబ్బకొడుతూ పేస్ గన్ ఐదు వికెట్లు పడగొట్టాడు. 17వ ఓవర్ రెండో బంతికి క్రాస్‌ను ఔట్ చేసిన షెపర్డ్ మూడో బంతికి లీస్క్‌ను పెవిలియన్ పంపాడు. హ్యాట్రిక్ బంతికి ఒలివర్ డేవిడ్‌సన్ క్లీన్‌బౌల్డయ్యాడు. అంతే.. టీ20 ప్రపంచకప్‌లో హ్యాట్రిక్ తీసిన పదో బౌలర్‌గా నిలిచాడు షెపర్డ్.

## అర్ధ శతకంతో మెరిసిన హెట్‌మైర్



20 ప్రపంచకప్ తొలి లీగ్ మ్యాచ్‌లో షిమ్రాన్ హెట్‌మైర్(64) చెలరేగాడు. ఈడెన్ గార్డెన్స్‌లో స్కాట్లాండ్ బౌలర్లను ఉతికేస్తూ మెరుపు అర్ధ శతకంతో జట్టుకు భారీ స్కోర్ అందించాడు. ఓపెనర్ బ్రాండన్ కింగ్(35)శుభారంభమివ్వగా.. హిట్‌మైర్ భారీ సిక్సర్లతో అలరించాడు. రొవ్‌మన్ పావెల్ (24) జతగా ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడిన ఈ చిచ్చర పిడుగు ప్రపంచకప్‌లో విండీస్ తరపున వేగవంతమైన హాఫ్ సెంచరీ బాదాడు. ఆఖర్లో షెర్ఫానే రూథర్‌ఫోర్డ్(26) దంచేయగా నిర్ణీత ఓవర్లలో విండీస్ 182 పరుగులు చేసింది. ప్రపంచకప్ ఆరంభ పోరులో వెస్టిండీస్ భారీ స్కోర్ బాదింది. ఈడెన్ గార్డెన్స్‌లో ఓపెనర్లు బ్రాండన్ కింగ్(35), షాయ్ హోప్(19)లు శుభారంభమివ్వగా షిమ్రాన్ హిట్‌మైర్(64) విధ్వంసక అర్ధశతకంతో స్కాట్లాండ్ బౌలర్లను బెంబేలెత్తించాడు. లీస్క్ ఓవర్లో హోప్ బౌల్డయ్యాక క్రీజులోకి వచ్చిన హిట్‌మైర్ తొలి బంతినే గాల్లోకి లేపి ఔటయ్యే ప్రమాదం తప్పించుకున్నాడు. ఐపీఎల్ అనుభవంతో రెచ్చిపోయిన ఈ లెఫ్ట్ హ్యాండర్ 22 బంతుల్లోనే ఫిఫ్టీ సాధించాడు.

# అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

వాస్తవం : సిరిసిల్ల



మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని సిరిసిల్ల పట్టణ పోలీసులు శనివారం పట్టుకున్నారు.రూ.19,008 విలువైన మద్యం,ద్విచక్ర వాహనం,ఫోన్లను సీజ్ చేసి నలుగురువ్యక్తులపై కేసు నమోదు చేశారు.మున్సిపల్ ఎన్నికల సందర్భంగా అక్రమమద్యం, డబ్బు రవాణాకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు సిరిసిల్ల పట్టణ సిఐ కె కృష్ణ వివరిస్తూ..మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఓటర్లను ప్రలోభ పెట్టడానికి మద్యం ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం మేరకు సిరిసిల్లలోని సుభాష్ నగర్ కి వెళ్ళగా నిందితుడు రాచమల్లు రాము అనే వ్యక్తి శనివారం మోటార్ సైకిల్ పై రూ.19,008 విలువైన మద్యం సీసాలను పెట్టుకొని 5వ వార్డ్ ఓటర్లలకు పంచడానికి వెళుతున్నడని ఈ మద్యం సీసాలు 5వ వార్డ్ నుండి బిఆర్ఎస్ పార్టీ తరుపున పోటీ చేస్తున్న దార్నం అరుణ భర్త దార్నం లక్ష్మినారాయణ గురించి తన భర్త దార్నం లక్ష్మీ నారాయణ మద్యం సీసాలను పంచుటకి తేమ్మనగా తిసుక వెల్తున్నని చెప్పగా పంచుల సమక్షంలో మద్యం సీసాలను, మోటార్ సైకిల్ ను స్వాదినం చేసుకొని నిందితుల పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

## గ్రామపంచాయతీ కార్మికురాలి
# కుటుంబానికి సీఐటీయూ అండ



మర్కుకు : వాస్తవం

మండలంలోని కాశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ కార్మికురాలు లక్ష్మి( 65) అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు. శనివారం సీఐటీయూ యూనియన్ సభ్యులు మృతురాలి కుటుంబాని పరమార్శించి రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా యూనియన్ ఎప్పుడూ కార్మిక కుటుంబాలకు అండగా ఉంటుందని నేతలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు మల్లేశం,ప్రధాన కార్యదర్శి వెంకటేష్,నాగయ్య,బాబు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్

వాస్తవం : దౌల్తాబాద్



చదువుతోపాటు క్రీడల్లో కూడా విద్యార్థులు, యువత రాణించాలని దౌల్తాబాద్ మండల మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్ అన్నారు. శనివారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడలు యువతలో శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంతో పాటు మానసిక ఉత్సాహం, క్రమశిక్షణ,నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేస్తాయని తెలిపారు.గ్రామీణ ప్రాంత యువతకు క్రీడల్లో మంచి ప్రతిభ ఉన్నప్పటికీ సరైన వసతులు,మార్గదర్శనం లేకపోవడం వల్ల అవకాశాలు కోల్పోతున్నారని అన్నారు. చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, క్రీడలపై ఆసక్తి పెంచేందుకు ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టి గ్రామీణ యువతకు తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు.క్రీడల్లో రాణించిన యువతకు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుందని, క్రీడల ద్వారా కూడా మంచి భవిష్యత్తు నిర్మించుకోవచ్చని ఆయన తెలిపారు. తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు కూడా పిల్లలను క్రీడల వైపు ప్రోత్సహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారులు పాల్గొన్నారు.






# ప్రణాళిక ప్రకారం ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలి

**పోలింగ్, కౌంటింగ్ పకడ్బందీగా నిర్వహించాలి**

**అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ సదుపాయం**

**మొబైల్ ఫోన్లకు అనుమతి లేదు**

**జిల్లా ఇంచార్జి కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)



మున్సిపల్ ఎన్నికల మొత్తం ప్రక్రియ ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ నెల 11 న మున్సిపల్ ఎన్నికల పోలింగ్, 13న కౌంటింగ్ చేయనున్న నేపథ్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం ఆర్డీవోలు, నోడల్, ఎన్నికల విభాగం అధికారులతో ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఎన్నికలకు 48 గంటల ముందు ప్రచారం నిలిపివేయాలని తెలిపారు. ఓటర్ స్లిప్పు పంపిణీ చేయాలని సూచించారు. ఈ నెల 10 న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో, వేములవాడ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు ఏర్పాటుచేయాలని సూచించారు. ఎన్నికల అధికారులు, సిబ్బంది హాజరు పరిశీలన, వాహనాల పార్కింగ్, ఎన్నికల సామగ్రి పంపిణీ ఇతర పనులకు నోడల్ అధికారులను నియమించాలని ఆదేశించారు. అధికారులు, సిబ్బందికి టిఫిన్, భోజనం ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల అధికారులు, సిబ్బంది వారికి కేటాయించిన వాహనాల్లోనే వెళ్లాలని స్పష్టం చేశారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఉంటుందని, పోలింగ్ కేంద్రం బయట ఒక సీసీ కెమెరా ఉండాలని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల్లో దివ్యాంగులు వెళ్ళేందుకు ర్యాంప్, పోలింగ్ అధికారులు,సిబ్బందికి కనీస వసతులు కల్పించాలనిసూచించారు.పోలింగ్ ముగిసిన తర్వాత సామగ్రి,బ్యాలెట్ పేపర్లు,పీఓ డైరీ ఇతర సామగ్రి సిరిసిల్ల, వేములవాడలో సినారే కళామందిర్లో ఏర్పాటు చేసే రిసెప్షన్ సెంటర్లో అప్పగించాలని వివరించారు. పోలింగ్ కేంద్రం వద్దకు మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ వివరాలు తెలియజేయాలని ఇంచార్జి కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ సూచించారు.బ్యాలెట్ పేపర్ బాక్స్‌లు స్ట్రాంగ్ రూంలో భద్రపరచాలని పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.కౌంటింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని,లోనికి అధికారులు, సిబ్బంది, గుర్తింపు కార్డు ఉన్న ఏజెంట్లు మినహా ఎవరికీ అనుమతి లేదని స్పష్టం చేశారు. మీడియా సెంటర్ ఏర్పాటు చేయాలని సూచించారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కించాలని, తర్వాత మిగితా ఓట్లు లెక్కించాలని తెలిపారు.ఈ ఎన్నికల ప్రక్రియ మొత్తం ముగిసే వరకూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉంటుందని ఇంచార్జి కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో సిరిసిల్ల,వేములవాడ ఆర్ డి ఓలు వెంకటేశ్వర్లు,రాధా బాయి,నోడల్ అధికారులు శ్రీనివాసాచారి,గీత,మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా,సంపత్ కుమార్,తహసీల్దార్లు మహేష్ కుమార్,జయంత్ కుమార్,అధికారులు ప్రవీణ్,మీర్జా ఫసహత్ అలీ బేగ్,అన్వార్,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధే నా లక్ష్యం

ప్రజల భాగ్యస్వమ్యంతోనే గ్రామ సమగ్ర అభివృద్ధి
సర్పంచ్ వెంకటేష్

హత్నూర : వాస్తవం

ప్రజల భాగ్యస్వమ్యంతోనే గ్రామ సమగ్ర అభివృద్ధి సాధ్యమని గ్రామ పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలని కాసాల సర్పంచ్ వెంకటేష్ అన్నారు.కాసాల 12వ వార్డు లో గ్రామ సర్పంచ్ కొటంల వెంకటేష్,శనివారం రోజు ఉదయం వార్డులో వీధుల గుండా తిరుగుతూ పారిశుధ్యం పై నీళ్ల మురికి కాలువలను పరిశీలిస్తూ, నేరుగా ప్రజలతో మాట్లాడుతూ చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా ఇంట్లో చెత్త బుట్టలను ఏర్పాటు చేసుకొని చెత్త బుట్ట లోనే వెయ్యాలని గ్రామ పంచాయతీ ట్రాక్టర్ వచ్చినప్పుడు వారికి ఇవ్వాలని అలా అలా చేయకపోతే గ్రామ పరిశుభ్రతగా వారి దోమలు వ్యాపి విష జ్వరాలు ఇతర వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. ప్రజా సమస్యలు ఎక్కడ ఏమేమి ఉన్నాయో వార్డులో ప్రజలను అడిగి తెలుసుకున్నామన్నారు. అనంతరం మురికి కాలువలలో పేరుకుపోయిన చెత్తను పంచాయతీ కార్మికులతో దగ్గర ఉండి పన్నులు చేయించారు గ్రామ అభి





వృద్ధి తన లక్ష్యం అంటూ ప్రజలకు ఎప్పటికీ ఎల్లవేళలా అందుబాటులో ఉండి గ్రామ అభివృద్ధికై తోడ్పడతానని ఆయన అన్నారు.అనంతరం ప్రజలకు ఏ సమస్య వచ్చి నా అందుబాటులో నేను ఉంటానని గ్రామ సర్పంచ్ కొటముల వెంకటేష్ అన్నారు,ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,వార్డు మెంబర్స్, 12వ వార్డు కాలనీవాసులు పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 12న జరిగే కార్మిక సమ్మె జయప్రదం చేయాలి

### కన్య గారి నరసింహారెడ్డి

వాస్తవం : రాజేంద్రనగర్

బుద్వేల్ ప్రాంతంలో పనిచేసే వందలాది మంది కార్మికులు ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కోశాధికారి కన్యకారి నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం సమ్మెకు సంబంధించిన కరపత్రాలను పంచుతూ కార్మికులకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కార్మిక వర్గానికి వ్యతిరేకంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు రద్దయ్యేంతవరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని కనీస వేతనాలు అమలు కావడంలేదని వాపోయారు. కార్మిక చట్టాలను అమలు చేయకుండా పరిశ్రమ యాజమాన్యాలు శ్రమ దోపిడీకి పాల్పడుతున్నాయని విమర్శించారు.కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తెచ్చిన నా




లుగు లేబర్ కోడ్ లు కార్మిక వర్గానికి సమ్మె చేసే హక్కు,సంఘం పెట్టుకొనే హక్కును కాలరాసాయని ఆరోపించారు.అంతేకాకుండా 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం అంతం చేసిందని మండిపడ్డారు.అన్ని సంఘాల నాయకులు కార్మికులు ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు జి.సత్యం,రామచంద్రయ్య, సాబీర్,పాండు,సుధాకర్,వాణి,మౌనిక,మునీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్

వాస్తవం : దౌల్తాబాద్

విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించడం ద్వారా వారి ఆరోగ్య పరిరక్షణతో పాటు విద్యాభివృద్ధికి బలమైన పునాది వేయాల్సిన అవసరం ఉందని సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు.శనివారం దౌల్తాబాద్ మండలం కోనాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు అందించే భోజనం నాణ్యంగా, పోషక విలువలు కలిగినదిగా ఉండాలని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా మెనూ పాటించాలని సూచించారు.పిల్లల ఆరోగ్యంపై మధ్యాహ్న భోజన పథకం కీలక పాత్ర పోషిస్తుందని, అందుకే భోజనం నాణ్యత, శుభ్రత, వంటగది పరిశుభ్రత, ముడి సరుకుల నిల్వ, వంట సిబ్బంది పనితీరుపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.వంటగది, భోజన శాల,నీటి వసతి,పాత్రల పరిశుభ్రతలో ఎలాంటి లోపాలు లేకుండా నిర్వహించాలని పాఠశాల సిబ్బందికి పలు సూచనలు చేశారు. పిల్లలకు భోజనం అందించే



సమయంలో శుభ్రత పాటించాలని, తాగునీరు శుద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో ఉపాధ్యాయులు, పంచాయతీ, వంట సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మెహరాజ్, పంచాయతీ కార్యదర్శి మనోజ్,ఉప సర్పంచ్ శ్యామల,వార్డు సభ్యులు స్వామి గౌడ్,కళావతి,కుర్మ స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆడబిడ్డ పుడితే బ్యాంకులో

## 10 వేలు డిపాజిట్

అద్భుతమైన హామీలతో బిజెపి అభ్యర్థి మహంకాళి ప్రచారం
21వ వార్డులో మారుతున్న రాజకీయ సమీకరణలు



వాస్తవం : వేములవాడ

వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో పట్టణంలోని 21వ వార్డులో రాజకీయ సమీకరణలు వేగంగామారుతున్నాయి.ఈ వార్డులో భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న మహంకాళి శ్రీనివాస్ గౌడ్‌కు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది.అద్భుతమైన హామీలతో ఆయన ప్రజలను ఆకర్షిస్తున్నారు.తనదైన శైలిలో ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా 21వ వార్డులో ప్రజలు ఓటు వేసి తనను కౌన్సిలర్‌గా ఎన్నుకున్న తర్వాత వార్డులో ఆడబిడ్డలు పుడితే వారి పేరు మీద పోస్ట్ ఆఫీసులో 10 వేలు డిపాజిట్ చేసి వారి తల్లిదండ్రులకు బాండ్ అందజేస్తానని కరపత్రం ముద్రించి ప్రచారం చేస్తున్నారు.దీనితో పాటు వార్డులోమౌలిక వసతులు,సీసీ రోడ్లు,పారిశుద్యం,హైమాక్స్ లైట్లు, నిరంతరం సీసీ కెమెరాలు,అన్ని రకాల పింఛన్లు,ప్రభుత్వ పథకాలు అందజేస్తానని తెలియజేస్తున్నారు. ప్రతినిత్యం ఇంటింటి ప్రచారంలో భాగంగా ఆయనకు ప్రజలు నీరాజనాలు పలుకుతూ,నుదుటన తిలకం దిద్ది మంగళ హారతులతో ఆశీర్వదిస్తున్నారు.

దౌల్తాబాద్ గ్రామంలో

## అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

దౌల్తాబాద్ సర్పంచ్ వాయిలాల సంగీత



హత్నూర : వాస్తవం

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్ పంచాయతీ ఆధ్వర్యంలో శనివారం రోజు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన దౌల్తాబాద్ గ్రామ సర్పంచ్ వావిలాల సంగీత నర్సింలు యాదవ్, ఉప సర్పంచ్ శేఖర్ గౌడ్ , వార్డు మెంబర్స్, దౌలాపూర్ గ్రామంలో మహిళా సమైక్య భవన నిర్మాణ శంకుస్థాపన చేసిన అనంతరం, పూర్వం వాటర్ లైన్ పనిచేయకపోవడం కారణంగా మూడో వార్డు నుంచి నాలుగో వార్డు వరకి కొత్త పైప్ లైన్ వేయడం జరుగుతుందని,మూడో వార్డు సభ్యురాలు శెట్టిపల్లి శైలజ వెంకటేష్ గౌడ్ తెలిపారు, మరియు గవర్నమెంట్ హాస్పటల్, మరియు, ప్రైమరీ స్కూల్ ముందట పిచ్చి మొక్కలతో చెత్త చదరంతో పేరుకుపోయిన మొక్కలను జెసిబి సహాయంతో తొలగించడం జరిగిందని గ్రామ సర్పంచ్ తెలిపారు, గ్రామ అభివృద్ధి నా లక్ష్యమని సర్పంచ్ తెలిపారు,ఈ కార్యక్రమంలో భాగంగా,గ్రామ సంఘం అధ్యక్షురాలు మీనా,ఉప సర్పంచ్ శేఖర్ గౌడ్,వార్డు మెంబర్స్,కిషోర్ వెంకటేష్ గౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# అవకాశం ఇవ్వండి వార్డును అభివృద్ధి చేస్తా

13వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి శారదనాగార్జున

వాస్తవం : తిరుమలగిరి



తిరుమలగిరి మున్సిపాలిటీ ఎన్నికల్లో 13వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి శారదనాగార్జున విస్తృత ప్రచారంలో భాగంగా టీపి సి సి ప్రధానకార్యదర్శి రవళిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంకా మూడు సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొనసాగుతుందని అన్నారు. పేద ప్రజలను ఆదుకోవాలంటే అధికార పార్టీకి ఓటేసి గెలిపించాలన్నారు. రానున్న రోజుల్లో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, సన్నబియ్యం, గృహజ్యోతి పలు సంక్షేమ పథకాలు అందిస్తుందని తెలిపారు. కౌన్సిలర్ అభ్యర్థి శారదానాగార్జున మాట్లాడుతూ వార్డు అభివృద్ధి కోసం నిత్యం ప్రజల్లో తిరుగుతూ ఇంటింటికి వెళ్తూ, తమ పార్టీ గుర్తును చూపిస్తూ ఓటర్లను చైతన్యం చేస్తున్నారు. గత పాలకులు 13వ వార్డును అభివృద్ధి చేయలేదని, కనీస వసతులు కల్పించక పోగా దొంగ జీవోస్టీ ల పేరు చెప్పి అన్యాయంగా దళితుల సొమ్మునుకాజేసారని అన్నారు. 13వ వార్డు కౌన్సిలర్ గా తనని గెలిపిస్తే పెండింగ్ సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం పూర్తి చేస్తానన్నారు. అంతేకాకుండా త్రాగునీటి కోసం కాలనిలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. తాను స్థానికంగా అందుబాటులో ఉండనని ప్రతిపక్షాలు తనపై అసత్యప్రచారం చేస్తున్నారని వాటిని వార్డు ప్రజలు నమ్మొద్దని కోరారు. వార్డు ప్రజలకు మా కుటుంబం ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్పార్టీ ఎన్నికల వార్డు ఇంచార్జిలు చింతకుంట్ల వెంకన్న, గుడిపాటి సైదులు, దొంగరి గోవర్ధన్, మల్లేష్, శాగంటి అనసూయ రాములు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

### ఇంటింటి ప్రచారంలో 13వ వార్డ్

# టిఆర్ఎస్ అభ్యర్థి శివ శేఖర్



వాస్తవం : అందోల్

అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు టిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి పట్లూరి శివ శేఖర్ ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. గత వారం రోజులుగా 13 వ వార్డులోని వాడ వాడ తిరుగుతూ ఓట్లను అప్పట్టించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డ్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామన్నారు. ఓటు వేసి గెలిపించాలని కారు గుర్తుకు ఓటు వేసి మమ్మల్ని ఆశీర్వదించాలని ఆయన 13వ వార్డ్ ఓటర్లను అభ్యర్థించారు. ఆయన వెంట టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# డ్రైనేజీల పూడికలు తీయించిన గ్రామ సర్పంచ్

### మగ్గిడి స్వరూప శ్రీనివాస్

వాస్తవం : రామగుండం రూరల్



పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మురుమూరు గ్రామం గ్రామంలోని పలువాడలలో గతంలో డ్రైనేజీలలో నిల్వ ఉన్నటువంటి మురికి నీరు, చెత్తా,చెదారం పూడికలను సర్పంచ్ ఆధ్వర్యంలో తీపించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మగ్గిడి స్వరూప -శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్నటువంటి ప్రజలు దోమలు, ఈగాల తోగ్రామం లోని ప్రజలు, ప్రత్యేకంగా చిన్న పిల్లలు, అనారోగ్యాల బారిన పడకుండా ఉండేందుకు సర్పంచ్ స్వరూప ప్రత్యేక చొరవ తీసుకొని డ్రైనేజీలలో ఉన్నటువంటి చెత్త, చెదారం, మురుగునీరుని తీసివేయడం జరిగింది. అలాగే డ్రైనేజీలపై ఉన్నటువంటి కట్టె మండెలను ప్రతి ఒక్కరి కూడా తీసివేయాలని లేనిచో కొద్ది రోజుల తర్వాత మేమే వాటిని తీసి పక్కకు వేయడం జరుగుతుందని కావున ఎవరి ఇంటి వద్ద ఉన్నటువంటి కట్టెల మండలను వారు తీసేయాలని లేనిచో ఆ ఇంటికి వారికి నోటీసులు కూడా గ్రామపంచాయతీ నుంచి జారీ చేయడం జరుగుతుందని సర్పంచ్ మగ్గిడి స్వరూప- శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎస్.కమల,ఉప సర్పంచ్ యాదండ్ల సుమన్,వార్డు సభ్యులు మగ్గిడి చంద్రయ్య, మగ్గిడి రమ్య- రమేష్,కొదురుపాక మహేందర్,లంక మందున య్య,జూల సుమతి-విజయ్,వడకపురం స్వప్న -తిరుపతి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### ప్రవీణ్ ముదిరాజ్‌కి శుభాకాంక్షలు తెలిపిన ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ సభ్యులు



వాస్తవం : ఉప్పల్

రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు శనివారం చిల్కానగర్ డివిజన్ లోని డాల్ఫిన్ సిమ్మింగ్ పూల్ ఎదురుగా ఉన్న మైదానంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు పురస్కరించుకొని,ఉప్పల్ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ అధ్యక్షులు వడ్డేపల్లి కిషోర్ నేతృత్వంలో,కమిటీ సభ్యులు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజును సన్మానించి ఘనంగా సత్కరించారు. అధ్యక్షులు వడ్డేపల్లి కిషోర్ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ కార్యవర్గ సభ్యులు, నరసింహారెడ్డి,ప్రశాంత్,శోభన్,ప్రవీణ్,సూర్యం, దేవా,నాగరాజు గౌడ్,అరుణ్,షేక్ బాషా,పాల్గొన్నారు.

# యువ క్రీడాకారులను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

వాస్తవం : రాజేంద్రనగర్



యువ క్రీడాకారులను విద్యార్థులను ప్రోత్సహించి వారి ప్రతిభకు గుర్తింపు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ అన్నారు. శనివారం రాజేంద్రనగర్ నియోజకవర్గ స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు శివరాంపల్లి ప్రభుత్వ పాఠశాల మైదానంలో జరిగాయి. ఈ పోటీలను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,ఎమ్మార్వో బొమ్మ రాములు,మండల విద్యాశాఖ అధికారి శంకర్ రాథోడ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... యువతలో దాగి ఉన్న క్రీడా సామర్థ్యాలను బయటకు తీసుకురావడానికి ఆటల పోటీలు దోహదపడతాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆటలకు ఎక్కువ ప్రాధాన్యతను ఇచ్చి యువతను ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే ఈ సీఎం కప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందుకు అనుగుణంగా తెలంగాణ యువత రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాలని క్రీడాకారులను కోరారు. క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు సాయంత్రం ఎమ్మార్వో, ఎంఈఓ, ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం జరిగింది. ఈ క్రీడా పోటీలలో కబడ్డీలో ప్రథమ బహుమతి రాజేంద్రనగర్ పాఠశాల బాలికలు గెలుపొందగా,కోకోలో ప్రథమ బహుమతి రాజేంద్రనగర్ బాలురు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శీను నాయక్,గండిపేట,శంషాబాద్ మండల విద్యాశాఖ అధికారులు సునీల్,లక్ష్మణ్ నాయక్,జోనల్ ఇన్చార్జి గంగ్యా నాయక్,శ్రీధర్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,బి.శంకర్,లక్ష్మారెడ్డి, రణధీర్ రెడ్డి,జీవన్దాస్,రమేష్,ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

### రామంతపూర్ ప్రెస్ క్లబ్

# నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

వాస్తవం : ఉప్పల్



రామంతపూర్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నుకున్నారు. శనివారం రామంతాపూర్,వెంకట్ రెడ్డి నగర్, హబ్సిగూడ ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా ధూపాటి సురేష్,కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఎ.విజయేందర్ రెడ్డి,ఉపాధ్యక్షుడిగా ఎం.ఆశోక్,ప్రధాన కార్యదర్శిగా ఎం.డి.ఇక్రియా,కార్యదర్శిగా పి.నర్సింములు,కోశాధి కారిగా యాదగిరి గౌడ్, కార్యవర్గ సభ్యులుగా ముత్యం రెడ్డి, కె. రాజు,షేక్ పాషాలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ,జర్నలిజం విలువలకు కట్టుబడి నీతి,నిజాయితీతో క్లబ్ పనిచేస్తుందని, సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందని అన్నారు.





జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి

8074124190



# నరకంగా మారిన రాత్రి ప్రయాణాలు

ఎల్ ఈ డి హెడ్ లైట్స్ ప్రమాదాలకు ప్రధాన కారణం
సగం లైట్ స్టికర్ నిబంధన జాడలేదు

**హత్నూర : వాస్తవం**

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం రాత్రి ప్రయాణాలు భయంగా మారాయి. ఎదురొచ్చే వాహనాల ఎల్ఈడి హెడ్ లైట్ల వల్ల కళ్ళు కనిపించకుండా పోతున్నాయి. కానీ ఆర్ టి వో అధికారుల పర్యవేక్షణ లేదు. ప్రజలు ప్రమాదాలు జరిగే అవకాశాలు మాత్రం మెరుగుగా ఉన్నాయని ప్రయాణికులు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి 8 గంటల తరువాత రోడ్ల మీద నడ పాలంటే భయమే పడుతోంది. ఎదురు వాహనాల ఎల్ ఈ డి లైట్స్ కళ్ళను మసకబారిస్తున్నాయి.ఏమి కనిపించకుండా పోతుంది. అంటూ డ్రైవర్ల ప్రయాణికులు ఫిర్యాది చేస్తున్నారు. గతంలో వాహనాల హెడ్ లైట్లకు సగం వరకు బ్లాక్ స్టికర్ అతికించాలని నిబంధన ఉండేది.ఆరుల్స్ను తొలగించారా అనే స్పష్టంగా తెలియదం లేదు ప్రస్తుతం ఆ నియంత్రణ పూర్తిగా లోపించింది జిల్లా వ్యాప్తంగా రోడ్లు ప్రమాదాలు పెరిగాయి. ఎల్ ఈ



డి లైట్స్ తీవ్రత వల్ల డ్రైవర్లు దారి మరిచిపోతూ. ఎదురు వాహనాలు కనిపించకుండా ప్రమాదాలకు గురవుతున్నారు. స్థానికులు హెడ్లైట్లకు సగం బ్లాక్ స్టికర్ లేదా బ్లాక్ పెయింటింగ్ వేయాలని ఆదేశాలు ఇవ్వాలి లేకపోతే రాత్రి ప్రయాణాలు నిలిచిపోతాయి అంటూ విజ్ఞప్తి చేస్తున్నారు. ఆర్ టివో కార్యాలయం వర్గాల ఈ విషయంపై స్పందన ఇవ్వలేదు రాష్ట్ర స్థాయిలో కూడా ఎల్ ఈడి లైట్లు నియంత్రణపై చర్య లేదు పౌరస్థైర్యులు అధికారులను చుక్కణి చేయాలని కోరుతున్నారు. ఈ సమస్యకు వెంటనే పరిష్కారం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

ఎస్ ఐ వీరన్న




**వాస్తవం : మద్దిరాల**

మద్దిరాల మండలంలో గోరంట్ల స్టేజి వద్ద శనివారం ఉదయం 11 గంటలకు జాజిరెడ్డిగూడెం నుండి గోరంట్లకు 29 1616 నెంబర్ గల ట్రాక్టర్ పై శీలం లక్ష్మయ్య అనే వ్యక్తి అక్రమంగా తీసుకొస్తుండగా వారిని పట్టుకొని కేసు నమోదు చేసిన మద్దిరాల ఎస్సై వీరన్న అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# స్వీడన్ అందగత్తె కావాలా?

**అనిల్ అంబానీ-జెఫ్రీ ఎప్‌స్టీన్‌ల మధ్య చర్చ.. నివేదిక వెల్లడి**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** జెఫ్రీ ఎప్‌స్టీన్ డాక్యుమెంట్లలో భారతదేశానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త అనిల్ అంబానీ పేరు కూడా వెలుగు చూసింది. 2017–19 మధ్య ఇరువురి మధ్య బలమైన చర్చలు, భేటీలు కూడా జరిగినట్లు ఎప్‌స్టీన్ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. అమెరికా న్యాయ విభాగం విడుదల చేసిన ఎప్‌స్టీన్ నివేదికలో స్వీడన్ అందగత్తెల గురించిన ప్రస్తావనతోపాటు బాలీవుడ్ భామల గురించి కూడా ఉండడం గమనార్హం. “స్వీడన్ అందగత్తె కావాలా?” అని ఎప్‌స్టీన్ మెసేజ్ చేయగా కేవలం 20 సెకన్ల వ్యవధిలోనే అనిల్ అంబానీ స్పందించి.. “అలాగే, ఏర్పాటు చేసేయ్!.” అని సమాధానమిచ్చారు. అదేవిధంగా ఎప్‌స్టీన్‌పై సెక్స్ కుంభకోణం అభియోగాలు నమోదై.. జైలుకు వెళ్లే వరకు అనిల్‌తో 2017–19 మధ్య.. అనేక సందేశాలు కొనసాగాయి. ఇరువురు ప్రపంచ పరిణామాలు, వ్యాపారాలతోపాటు.. మహిళల గురించి విస్తృతంగా చర్చించుకున్నారు. 2017, మార్చి 9న జరిగిన సంభాషణలో “మీరు ఎవరిని సజ్జెస్ట్ చేస్తారు?.” అని అనిల్ ప్రశ్నించగా.. ఎప్‌స్టీన్.. “ఓ పొడవాటి, అందమైన స్వీడిష్ మహిళ. ఎంతో మైమరపిస్తుంది.” అని బదులిచ్చారు. దీనికి కేవలం 20 సెకన్ల వ్యవధిలోనే అనిల్ స్పందిస్తూ.. “ఏర్పాటు చేయ్!.” అని పేర్కొన్నారు. అంబానీ కుటుంబానికి చెందిన పలు పుస్తకాలను కూడా ఎప్‌స్టీన్ ఆర్డర్ చేయడం గమనార్హం. అదేవిధంగా 2018లో అనిల్–ఎప్‌స్టీన్‌లు ప్యారిస్‌లో కలుసుకోవాలని భావించారు. కానీ, ఆ పర్యటన నిలిచిపోయింది. 2019లో తాను న్యూయా



ర్క్‌కు వస్తున్నట్టు అనిల్ చెప్పగా.. ఎప్‌స్టీన్ ఆయనను ఆహ్వానించారు. అంతే కాదు, “న్యూయార్క్‌లో మీరు రహస్యంగా ఎవరినైనా కలవాలని అనుకుంటే నాకు చెప్పండి.” అని ఎప్‌స్టీన్ వ్యాఖ్యానించారు. ఇక, ఇరువురు కూడా మన్‌హాట్టన్‌లోని ఎప్‌స్టీన్ ఇంట్లో భేటీ అయ్యారు.

## ఆరోన్ జార్జ్‌కి ఉప్పల్ ఎమ్మెల్యే ప్రశంసలు



**వాస్తవం : ఉప్పల్**

భారతదేశానికి ప్రతిష్ఠాత్మకమైన ఐసిసి అండర్–-19 క్రికెట్ వరల్డ్ కప్ విజయంలో కీలక పాత్ర పోషించి దేశానికి గర్వకారణంగా నిలిచిన మల్లాపూర్ వాసి ఆరోన్ జార్జ్‌కి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఆరోన్ జార్జ్ ఈ ఘన విజయం యువతకు ప్రేరణగా నిలుస్తుందని,భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. మల్లాపూర్ ప్రాంతానికి ఉప్పల్ నియోజకవర్గానికి ఆయన తెచ్చిన కీర్తి అపూర్వమని ఎమ్మెల్యే ప్రశంసించారు.







# పొన్నాలలో కాంగ్రెస్ కార్నర్ మీటింగ్

## మల్లారెడ్డిపై వజ్రేష్ యాదవ్ తీవ్ర విమర్శలు

మేడిపల్లి : వాస్తవం





మూడు చింతలపల్లి మున్సిపల్ పరిధిలోని పొన్నాల గ్రామంలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, టీపీసీసీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ మాజీ మంత్రి మల్లారెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు.ఎన్నికలు దగ్గరపడగానే మాత్రమే ప్రజల మధ్యకు వచ్చి పగటి వేషాలు వేస్తున్నారని ఆరోపించారు. మేడ్చల్ ప్రజలు ఇకపై ఇలాంటి నాయకుల మాటలను నమ్మరని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మూడు మున్సిపాలిటీలను ఖచ్చితంగా కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలోహజ్ కమిటీ మెంబర్ మహమ్మద్ ముజీబ్ రుద్దీన్,మేడ్చల్ జిల్లా,ఆర్ టి ఓ మెంబెర్ జైపాల్ రెడ్డి,మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, బొమ్మకు రమేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం

## పిర్జాదిగూడ మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి

మేడిపల్లి : వాస్తవం





భైంసా మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో"గడప గడపకు బీఆర్ఎస్"నినాదంతో బీఆర్ఎస్ పార్టీ ప్రచారం ఉత్సాహంగా,ప్రజాదరణతో కొనసాగుతోంది. మున్సిపాలిటీ ఇంచార్జ్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో,సమన్వయ కమిటీ సభ్యులు విలాస్ గాదేవార్,డా.కిరణ్ కొమ్రేవార్, మాజీ జడ్పీ చైర్మన్ లోలంశ్యామ్ సుందర్,డా. పడకంటి రమాదేవి నాయకత్వంలో వివిధ వార్డుల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.ప్రతి గల్లీ,ప్రతి ఇంటిని చేరే విధంగా బీఆర్ఎస్ శ్రేణులు పాదయాత్రలు చేపట్టి, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో బీఆర్ఎస్ ప్రభుత్వం పోషించిన కీలక పాత్రను గుర్తుచేస్తూ, కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.ప్రజల నుండి ప్రచారానికి విశేష స్పందన లభించగా, బీఆర్ఎస్ నాయకత్వంపై ప్రజలకు ఉన్న విశ్వాసం మరోసారి స్పష్టంగా కనిపించిందని పార్టీ నాయకులు తెలిపారు. భైంసా పట్టణ అభివృద్ధి, మౌలిక వసతులు, ప్రజా సంక్షేమమే తమ లక్ష్యమని ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు వెల్లడించారు.బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా భైంసా మున్సిపాలిటీ పరిధిలో ప్రచారాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, లేతాకుల రఘుపతి రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, అలాగే పింగళి జోగిరెడ్డి, బుల్లెట్ శంకర్, గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్, అక్కల శ్రీనివాస్, తిరుపతి రెడ్డి, బాలకృష్ణ, విజయ్, కిరణ్ నాయక్, అక్షిత్ యాదవ్, అనిల్, వెంకటయ్య, రమేష్, నాగిరెడ్డి, లోకేష్ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# గుర్తు తెలియని మగ వ్యక్తి శవం



వాస్తవం : వేములవాడ

వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లిగ్రామబస్టాండ్ వద్ద 50-55 సంవత్సరాల వయసు కలిగిన ఒక మగ వ్యక్తి చనిపోయి ఉన్నాడు.ఈవ్యక్తి గత 3 రోజుల నుండి మర్రిపల్లి బస్టాండ్ వద్ద ఉంటూ చెత్త కాగితాలు ఎరుకుంటూ,మేడలో రుద్రాక్ష, ఇతర మాలలు ధరించి, మతిస్థిమితం సరిగా లేకుండా ఉంటున్నాడు. శనివారం ఉదయం 11:30 గంటల సమయం లో బస్టాండ్ ముందు మూర్ఛ వచ్చి పడి వెంటనే చనిపోయాడని స్థానికులు తెలిపారు. అందిన సమాచారం మేరకు పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.ఈ వ్యక్తి శవం వేములవాడ ఏరియా ఆసుపత్రి నందు భద్రపరచటం జరిగింది మీరు లేదా, మీ పరిచయ వ్యక్తులు గుర్తిస్తే వేములవాడ రూరల్ పోలీస్ వారికి సమాచారం అందించగలరని 8712656417 సూచించారు.

# పెద్దపులి ప్రచారంతో కలకలం

## అడవి జాతి జంతువు దాడి వల్ల దూడ మృతి



మర్కుక్ : వాస్తవం

మర్కుక్ మండలంలోని వరదరాజపూర్ గ్రామంలో పె ద్దపులి సంచరిస్తోందన్న ప్రచారం గ్రామస్తుల్లో ఒక్కసారిగా భయాందోళనకు దారితీసింది.శుక్రవారం గ్రామ శివారులోని ఓ దొడ్డిలో కట్టేసి ఉంచిన దూడ మృతి చెందడంతో,పెద్దపులి దాడి చేసి ఉండవచ్చున్న అను మానాలు వ్యక్తమయ్యాయి.ఈ సమాచారం అందుకున్న అటవీ శాఖ అధికారులు వెంటనే సంఘటనా స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. దూడ శరీరంపై ఉన్న గాయాలను క్షుణ్ణంగా పరిశీలించిన అధికారులు,అవి పె ద్దపులి దాడి వల్ల కాకుండా హైనా (అడవి కుక్క జాతి జంతువు) దాడి కారణంగానే జరిగినవిగా నిర్ధారించా రు.పరిసర ప్రాంతాల్లో పెద్దపులి ఆనవాళ్లు ఎక్కడా లే వని స్పష్టం చేశారు.గ్రామంలో పెద్దపులి సంచారం ల దని,గ్రామస్తులు,రైతులు ఎలాంటి భయభ్రాంతులకు గురికావాల్సిన అవసరం లేదని అటవీ శాఖ అధికా రులు భరోసా ఇచ్చారు.అనుమానాస్పద ఘటనలు ఏవైనా ఉంటే వెంటనే అటవీ శాఖకు సమాచారం అందించాలని సూచించారు.

# అవినీతి రహిత పాలనకు బీజేపీకే ఓటేయ్యండి

## వేములవాడ నియోజకవర్గం ఇన్చార్జ్ చెన్నమనేని వికాస్ రావు

వాస్తవం : వేములవాడ ఆర్ సి ఇంచార్జ్

అవినీతి రహిత పాలన సుపరిపాలన కోసం వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థులను కమలం పువ్వు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని రాష్ట్ర నాయకుడు వేములవాడ నియోజకవర్గం బిజెపి పార్టీ ఇంచార్జ్ చెన్నమనేని వికాస్ రావు ఓటర్లను కోరారు.ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ...వేములవాడలో బిజెపి అభ్యర్థుల తరఫున 4వ, 5వ, 6వ, 21వ, వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు బిజెపి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడకు వచ్చారని వేములవాడపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారని అన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద నిధులు లేవని కేంద్ర ప్రభుత్వమే గ్రామ పంచాయతీలకు మున్సిపాలిటీలకు నిధులు కేటాయిస్తుందన్నారు మున్సిపల్‌లో ఇతర పార్టీ అధికారంలోకి వస్తే నిధులు రావడం కష్టంగా మారుతుందన్నారు. బిజెపికి మున్సిపల్ అప్పగిస్తే కేంద్రం నుంచి నేరుగా అధిక మొత్తంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిధులు వస్తాయన్నారు ఇప్పటికే మంత్రి బండి సంజయ్ వేములవాడ ఏరియా అసుపత్రిలో రెండు కోట్ల సిఎస్ఆర్ నిధులతో ఆసుపత్రికి పరికరాలు అందించారని విద్యార్థులకు సైకిల్‌లు పంపిణీ,పరీక్ష ఫీజులు చెల్లింపు చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ బలపరిచిన కౌన్సిలర్ సభ్యులు,ప్రజలు పాల్గొన్నారు.



### లక్ష్మీ ప్రియ బోర్ వెల్స్ ఆధ్వర్యంలో

# శ్రీ రాజరాజేశ్వర గుడికి ఉచితంగా బోర్ పాయింట్



**వాస్తవం : లక్ష్మణ చందా**

మండలంలోని రాచాపూర్ గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర ఆలయానికి శనివారం రోజున, లక్ష్మీ ప్రియ బోర్ వెల్స్ ప్రీతం రెడ్డి రాచాపూర్ గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఉచితంగా బోరు పాయింట్ వేయించడం జరిగింది.దాదాపు 32,500 రూపాయలతో 120 ఫీట్ల బోరు పాయింట్,మరియు 80 ఫీట్ల కేసింగ్‌తో సహా ఉచితంగా వేయించడం జరిగింది.అనంతరం ఆయనకు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు పుట్టి చిన్నయ్య,చిట్యాల రమేష్,ఇర్ల ముత్యం,నాయుడు శేఖర్,బన్నెబోయిన ప్రశాంత్,ముజీగ నరేష్,శాతము గంగన్న,మల్లెబోయిన రాములు,గజ్జల రాజేశ్వర్, నాయుడు శ్రీకాంత్,రుద్ర జడ రవి, చిట్యాల మధు మరియు, గ్రామస్తులు,తదితరులు పాల్గొనడం జరిగింది.

# డొనేషన్ సేవా సంస్థకు జాతీయ సేవా రత్న అవార్డ




**మార్కుక్ : వాస్తవం**

నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామానికి చెందిన డొనేషన్ (డూ ఫర్ నేషన్) సేవా సంస్థకు జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. గత రెండు రోజుల క్రితం తిరుపతిలోని శ్రీపతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంస్థకు జాతీయ సేవా రత్న అవార్డును ప్రదానం చేశారు.నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ, ఆర్థిక స్థితి లేని బాలికలకు పుస్తెల మట్టెల పంపిణీతో పాటు పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు ఈ అవార్డును అందజేశారు.శనివారం ఈ సంస్థ అధ్యక్షులు నరేష్ రెడ్డి మాట్లాడుతూ ఈ అవార్డు డొనేషన్ సంస్థకు గర్వకారణమని, భవిష్యత్తులో మరింత సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపడతామని తెలిపారు. అనంతరం సంస్థ ముఖ్య కార్యదర్శి చెన్ రాజ్ పండరి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహించేలా అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ గణేష్, కోశాధికారి అజీద్ పాషా,సభ్యులు రాంమోహన్ రెడ్డి,భిక్షపతి,శ్రీశైలం,నర్సింలు, కనకయ్య, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్రంపాడులో జాతరలో కొనసాగుతున్న భక్తుల రద్దీ



**వాస్తవం : ఆత్మకూర్**

రెండో మేడారంగా ప్రసిద్ధిగాంచిన అగ్రంపాడు సమ్మక్క సారల మ్మ జాతరలో అమ్మ వార్లు వనప్రవేశం జరిగినప్పటికీ ఇప్పటికి భక్తుల రద్దీ కొనసాగుతోంది. అమ్మవార్లకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటున్నారు.దీంతో జాతర ప్రాంగణంలో భక్తులతో సందడి సందడిగా ఉంటుంది.జాతరలో చిరు దుకాణాలు ఎత్తివేయకుండా వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. పిల్లలు పెద్దలు రంగులరాట్నంలో ఊగి ఆనందం పంచుకుంటున్నారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎండోమెంట్ అధికారులు అమ్మవార్ల గద్దెలవద్ద హుండీలను తరలించకుండా ఉంచారు.

**జాతర ప్రాంగణంలో పారిశుద్ధ్యం కరువు!**

సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంగణంలో పారిశుధ్యం పైన ఎండోమెంట్ అధికారులు దృష్టి సారించడం లేదని పలువురు భక్తులు ఆరోపిస్తున్నారు. భక్తులు విడిది చేసి వెళ్లిన తర్వాత శుద్ధి చేయాల్సింది పోయి అటువైపు పట్టించుకోకా పోవడంతో భక్తులు తిని వదిలిన వ్యర్థాలతో దుర్గంధం వెదజల్లుతోంది. భక్తులు దర్శనాల కోసం వస్తున్న ఎండోమెంట్ అధికారులు మాత్రం పారిశుధ్యం పై దృష్టి సారించకపోవడంపై భక్తులు విమర్శలు గుప్పిస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు జాతర ప్రాంగణంలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టి ఈగలు దోమలు దుర్వాసన రాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# గ్రామ పంచాయతీ సెక్రెటరీ నవనితకు బుద్ధుడి ఫోటో బహూకరణ



**వలిగొండ : వాస్తవం**

మండలంలోని గోపరాజు పల్లి గ్రామానికి చెందిన జై భీమ్ సేన కమిటీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సెక్రెటరీ నవనీత గోపరాజు పల్లి గ్రామం నుండి ట్రాన్స్ఫర్ అయిన సందర్భంగా జై భీమ్ సేన ఆధ్వర్యంలో క్యాలెండర్,బుద్ధుడు ఫోటో బహుకరించిన వలిగొండ మాల మహానాడు మండల సహాయ కార్యదర్శి కట్ట సురేష్. సమాజ సమానత్వం న్యాయం హక్కుల పరిరక్షణకు మార్గదర్శకుడైన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తి దాయకమని, గ్రామ అభివృద్ధిలో ఆయన బోధనలు మార్గదర్శకంగా నిలవాలని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల యాదగిరి,జిల్లా నాయకులు రాపోలు పవన్ కుమార్,పాలకూర రాములు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు క్రీడా దుస్తుల పంపిణీ



**మార్కుక్ : వాస్తవం**


మండల కేంద్రమైన మార్కుక్‌లో జరుగుతున్న కేసీఆర్ కప్ క్రికెట్ పోటీల్లో భాగంగా శనివారం శివార్ వెంకటాపూర్ క్రికెట్ జట్టు సభ్యులకు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు తుమ్మల కనకయ్య సౌజన్యంతో క్రీడాకారులకు టీ-షర్టులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా పోటీల్లో గెలుపు--ఓటములు సహజమని,ముఖ్యంగా క్రీడల ద్వారాయువతలో క్రమశిక్షణ,స్నేహభావం,శారీరక దృఢత్వం పెరుగుతాయని అన్నారు. ప్రభుత్వం గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించేందుకు కేసీఆర్ కప్ వంటి పోటీలను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కుక్ సర్పంచ్ రాణి మల్లేశం, ఉప సర్పంచ్ సాయిని మహేష్, వార్డు సభ్యులు సతీష్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు సంతోష్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ క్రీడాకారులు, పాల్గొన్నారు.

# ఆత్యాయత్నానికి పాల్పడిన నిందితుడి అరెస్ట్



**వాస్తవం : ఆత్మకూరు**

భూమికోసం సవతి తల్లిని పథకం ప్రకారం అత్యాయత్నానికి పాల్పడిన నిందితుడిని అరెస్టు చేసిన సంఘటన ఆత్మకూరు మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది.ఆత్మకూర్ సీఐ సంతోష్ తెలిపిన వివరాల ప్రకారం ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన సంగే రాజివ్ తన పిన తల్లి అయిన సంగే ఈశ్వర శారదను,గత కొంతకాలంగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సంక్రమించిన భూమిలో తనకు,పదిహేను గంటలను తనకు ఇవ్వాలని వేధింపులకు గురి చేస్తూ వస్తున్నాడు. తన మాట వినకుండా భూమి ఇవ్వడం లేదనే కోపంతో గురువారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఈశ్వర ఇంటికి తాళం తీసి తలుపు తీస్తుండగా మంచం నవారు పట్టే( త్రాడు ) తీసుకొని నిందితుడు రాజీవ్ వెనుక నుండి వచ్చి మెడకు బిగించి లాగడంతో,ఈశ్వర ముక్కులో నుండి రక్తం కారీ క్రింద పడిపోవడంతో చనిపోయినదిగా భావించి అత్యాయత్నానికి పాల్పడ్డాడు. నైలాన్ తాడును అక్కడే దాచి అక్కడనుండి పరారైనట్లు సీఐ తెలిపారు. చుట్టుపక్కల వారు గమనించి ఈశ్వరను ఎంజీఎం ఆసుపత్రికి తరలించి,చికిత్స అందిస్తున్నారు.ఈశ్వర భర్త మొగిలిఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని నిందితుడు రాజీవ్ ను అరెస్టు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

# పేదలకు అండగా జనహిత సేవా ట్రస్ట్,కిమ్స్ ఫౌండేషన్

**కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు**

**వాస్తవం : ఉప్పల్**



జనహిత కిమ్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో, శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయ ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు.రామంతపూర్ సత్యనారాయణ ఆర్ఎస్ఎస్ శాఖ సభ్యుల సహకారంతో,ఈ శిబిరం సక్రమంగా ఏర్పాటు చేయబడింది.ఈ వైద్య శిబిరంలో వివిధ నైపుణ్యాలున్న పది మంది వైద్యులు పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం.ముఖ్యంగా పేద,నిరుపేదలకు ఈ శిబిరం ఎంతో ఉపయుక్తంగా నిలిచింది. మొత్తం 300 మందికి పైగా ప్రజలు ఈ శిబిరంలో వైద్య సేవలను పొందారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యమే మహా భాగ్యం అని,ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. పేదలకు అండగా నిలుస్తూ సేవ చేస్తున్న జనహిత సేవా ట్రస్ట్, కిమ్స్ ఫౌండేషన్ ప్రతినిధులు సహకరించిన ప్రతి ఒక్కరినీ ఆమె అభినందించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముతినేని జగదీష్,రాష్ట్ర బిజెపి మెడికల్ సెల్ కో కన్వీనర్ డాక్టర్ సునీల్, కుమారస్వామి,శాఖ సభ్యులు నాగన్న, సత్యనారాయణ రెడ్డి,గోపాల్ రెడ్డి,సంజయ్,శ్యామ్,హరి ప్రసాద్,భవాని ప్రసాద్,జగన్ మోహన్,పురుషోత్తం, దాము సత్యనారాయణ,జె విక్రంబినరసింగరావు, పాల్గొన్నారు.

# అభివృద్ధి బీఆర్ఎస్‌కే సాధ్యం

**బీఆర్ఎస్,సీపిఎం అభ్యర్థులనే గెలిపించండి**

**కాంగ్రెస్ కోతలే – చేతల్లేవ్**

**వాస్తవం : మోత్కూర్**



గుండు వెంకటనర్సుసిపిఎం పార్టీ మండల కార్యదర్శి కాంగ్రెస్ కోతలు తప్ప,చేతలు లేవని,మోత్కూర్ మున్సిపాల్టీ అభివృద్ధికి బి ఆర్ స్ –సిపిఎం అభ్యర్థులనే గెలిపించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ఓటర్లకు పిలుపునిచ్చారు.ప్రచారంలో భాగంగా మోత్కూర్ మున్సిపాల్టిలో కూటమి నిర్వహించే బైకు ర్యాలీలో పాల్గొనేందుకు పొలదుగు నుండి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బయలుదేరిన బైకుర్యాలిలో ఆయన పాల్గొని మాట్లాడుతూ....గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆరుగ్యారెంటీలు,400 హామీలు ఇచ్చిందని,ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి కూడ సక్రమంగా అమలు చేయలేదని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఓడిస్తేనే ఇచ్చిన హామీలు గుర్తొస్తాయని, ఇచ్చిన హామీలు అమలు కావాలంటే బి ఆర్ స్ – సిపిఎం కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రూ 4 వేల పెన్షన్, ఆడపడుచులకు ఏడాదికి రూ 12 వేలు, నిరుద్యోగ భృతి, కొత్త పెన్షన్లు ఇంతవరకు ఇవ్వలేదని, నాలుగు సార్లు రావలసిన రైతుభరోసా ఒక్కసారి మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారని విమర్శించ్చారు.ఎన్నికల ముందు మూడు మండలాలకు సాగు నిరంధించే బునాది గాని కాల్వ పనులు పూర్తి చేస్తానని,మోత్కూర్ లో 30 పడకల ఆసుపత్రి, బస్సుడిపో,డిగ్రీకాలేజి, రెవిన్యూడివిజన్,లాంటి అనేక హామీలు ఇచ్చి రెండు సంవత్సరాలు గడచిన,కోతలే తప్ప, చేతల లో ఏలాంటి పురోగతిలేదని అన్నారు. రాజన్నగూడెం నుండి మోత్కూర్ వరకు రోడ్డు పూర్తి చేయడంలో కూడ విఫలమైనారని అన్నారు. మోత్కూర్ మున్సిపాల్టీ అభివృద్ధికి 11 వార్డులలో బి ఆర్ స్,8 వ వార్డులో సిపిఎం అభ్యర్థి కూరపాటి జయమ్మ రాములుని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, సహాయ కార్యదర్శి కొంపల్లి గంగయ్య, వెండి యాదగిరి, చింతకింది సోమరాజు, వడ్డేపల్లి లక్ష్మణ్, దడిపల్లి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు

**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుభాకాంక్షలు**

**వాస్తవం : ఉప్పల్**



బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ జన్మదినం పురస్కరించుకుని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,కార్పొరేటర్ ప్రభుదాస్, రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్,గంధం నాగేశ్వరావు నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.డివిజన్ లోని డాల్ఫిన్ స్విమ్మింగ్ పూల్ ఎదురుగా ఉన్న మైదానంలో వారు బర్త్డే సెలబ్రేషన్స్ జరిగాయి.వివిధ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు వారి కమిటీ సభ్యులు బస్తి వాసులు బిఆర్ఎస్ పార్టీ,వివిధ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున విచ్చేసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు కూడా సభను ఉద్దేశించి మాట్లాడుతూ,గడిచిన ఐదు సంవత్సరాలలో చిల్కానగర్ డివిజన్ ప్రజలు వారిపై నమ్మకంతో వారి సతీమణి కార్పొరేటర్ బన్నాల గీతా నీ గెలిపించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతూ,గడిచిన ఐదు సంవత్సరాలలో సుమారు 115 కోట్ల రూపాయలతో డివిజన్ అభివృద్ధి చేసామని, వారిపై నమ్మకం ఉంచి వారిని గెలిపించినందుకు బస్తీలలో కాలనీలలో డివిజన్ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని 100 శాతం నెరవేర్చమని అన్నారు.గత ఐదు సంవత్సరాలు మమ్మల్ని ఆశీర్వదించి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మోత్కూర్ మున్సిపాలిటీలో భారతీయ జనతా పార్టీ గెలిపించుకుందాం



**వాస్తవం : మోత్కూర్**


మోత్కూర్ టౌన్ లో పోతాయ్ గడ్డ అంబేద్కర్ స్టాచు వద్ద మరియు చెరువు కట్ట వద్ద భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సభ నిర్వహించడం జరిగింది.ఈ సభ కు చాడ.మంజుల రెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సభ కు ముఖ్య అతిథిగా గౌరవ శ్రీ డాక్టర్ సమత మరియు తుంగతుర్తి ఎలక్షన్ ఇంచార్జ్ గౌరవ శ్రీ కడియంరామచంద్రయ్య ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మోత్కూర్ మున్సిపాలిటీకి ఎన్ని నిధులు వస్తున్నాయో ప్రజలకు వివరించడం జరిగింది అలాగే 12 వార్డుల నుండి పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థులు అందరినీ అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను పేరుపేరునా కోరడం జరిగింది.చాడా మంజులరెడ్డి మోత్కూర్ టౌన్ అధ్యక్షురాలు

## అంతర్జాతీయ,జాతీయ స్థాయిలో మెరిసిన యూనివర్సిటీ పీజీ కాలేజ్ సికింద్రాబాద్ విద్యార్థి మెట్టు మనోహర్ రెడ్డి




**వాస్తవం : మోత్కూర్**

ఉస్మానియా యూనివర్సిటీ పోస్ట్ గ్రాడ్యుయేట్ కాలేజ్, సికింద్రాబాద్ కాలేజీకి చెందిన బిఎస్సి డిగ్రీ రెండవ సంవత్సరం డేటా సైన్స్ విద్యార్థి మెట్టు మనోహర్ రెడ్డి అంతర్జాతీయ మరియు జాతీయ స్థాయిలో తన ప్రతిభను చాటారు. జనవరి 31 నుండి ఫిబ్రవరి రెండు వరకు ఢిల్లీలో నిర్వహించిన వరల్డ్ పవర్ లిఫ్టింగ్ కాంగ్రెస్ ఇండియా ఛాంపియన్షిప్లో 19 సంవత్సరాల కేటగిరీలో 75 కేజీల కేటగిరిలో స్క్వాట్, బెంచ్,డేట్ లిఫ్ట్ లో బంగారం రజితం పథకాలు సాధించాడు. అక్కడే జరిగిన ఇండియా రష్యా నిర్వహించిన వరల్డ్ పవర్ స్పోర్ట్ ఆర్గనైజేషన్ లో మూడు బంగారు పథకాలు సాధించి జాతీయస్థాయిలో ఉస్మానియా యూనివర్సిటీ ప్రతిభను చాటాడు. ఈ సందర్భంగా యూనివర్సిటీ పీజీ కాలేజ్ సికింద్రాబాద్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శ్రీమతి ఎస్ కవితా దేవి గారు విద్యార్థి మనోహర్ రెడ్డిని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.అధ్యాపక అధ్యాపకేతర బృందం విద్యార్థికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ విద్యార్థి స్వగ్రామం అడ్డగూడూరు మండలం చౌవుల రామారం గ్రామం.

# మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో నాయకుల బీజీ..బీజీ

**సిరిసిల్ల కేటీఆర్, వేములవాడ ఆది శ్రీనివాస్‌లకు మున్సిపల్ పీఠాలకు అగ్ని పరీక్ష**

**పల్లెల్లో రాజకీయపక్ష నాయకులు కరువు**

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల,వేములవాడ మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తుండగా రాజకీయ పక్ష నాయకులు ప్రచారంలో నిమగ్నమయ్యారు.రాజకీయాలు వేడెక్కాయి. పార్టీ ఫిరాయింపులు జరుగుతున్నాయి.రాజకీయ సమీకరణలు మారుతున్నాయి.జిల్లాలోని మండల స్థాయి, గ్రామీణ స్థాయి రాజకీయపక్ష నాయకులు సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కేంద్రంలో మకాం వేసి ప్రచార నిర్వహిస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల బరిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, బిఆర్ ఎస్ పార్టీ, బిజెపి పార్టీ నాయకులు తమ అభ్యర్థులకే ఓట్లు వేసి గెలిపించాలని విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నారు. సిరిసిల్ల నియోజకవర్గంలోని సిరిసిల్ల మున్సిపల్ గెలుపు దిశగా మాజీ మంత్రి, బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు సిరిసిల్లలో బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మకాం వేశారు.సిరిసిల్లలో పట్టు ఉన్న కేటీఆర్ సిరిసిల్ల మున్సిపల్ చైర్మన్ గెలుపుకై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది వేములవాడలోని తన నివాసంలో ఉంటు వార్డు వార్డుల్లో తమ అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. కేంద్ర హోం సహాయ మంత్రి,కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ మున్సిపల్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి ఉందని, తమ అభ్యర్థులకే ఓట్లు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తున్నారు.సిరిసిల్ల అడ్డ కేటీఆర్ రెండుసార్లుసిరిసిల్ల మున్సిపల్ పీఠం కైవసం చేసుకున్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తిరిగి సిరిసిల్ల మున్సిపల్ పీఠం కైవసం చేసుకునేందుకు మరింత కృషి చేస్తున్నారు. వేములవాడ మున్సిపల్ పీఠం గతంలో రెండు సార్లు కైవసం చేసుకున్న బిఆర్ఎస్ మళ్లీ కైవసం చేసుకోకుండావేములవాడ అడ్డ ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గట్టి ప్రచారం నిర్వహిస్తున్నారు.సిరిసిల్ల కేటీఆర్, వేములవాడ ఆది శ్రీనివాస్ మున్సిపల్ పీఠం కైవసం చేసేందుకు అగ్నిపరీక్షగా గెలిచింది.సిరిసిల్ల,వేములవాడ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బిఆర్ ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీతో,బిజెపి పార్టీ నాయకులు ఒకరినొకరు విమర్శనాస్త్రాలు చేసుకుంటూ ఓట్లు వేయాలని ఓటర్లను ఆకర్షిస్తున్నారు.మండల స్థాయి, గ్రామీణ స్థాయి కాంగ్రెస్ పార్టీ,బిఆర్ఎస్ పార్టీ, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు సిరిసిల్ల,వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో తమ తమ అభ్యర్థుల గెలుపుకు పట్టణంలోనే ప్రచారానికి నిమగ్నమయ్యారు.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మండల స్థాయి,గ్రామీణ స్థాయి రాజకీయపక్ష నాయకులు, కార్యకర్తలు కనిపించకుండా కరువు నెలకొంది. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ నూతన సర్పంచ్‌లు తమ తమ పార్టీ తమ అభ్యర్థులను గెలిపించేందుకు సిరిసిల్ల, వేములవాడ పట్టణంలో మకాం వేసి ప్రచార నిర్వహిస్తున్నారు. గ్రామ సమస్యలపై గ్రామపంచాయతీ పాలక వర్గం గ్రామ పరిస్థితులను పట్టించుకోకుండా మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఉంటుండగా ప్రజలు అసహనానికి గురవుతున్నారు.

# అందోల్ ప్రాంత ఉపాధికి కృషి

**ఎన్నికల ప్రచారంలో మంత్రి దామోదర్**

**వాస్తవం : అందోల్**



అందోల్ మహిళల ఉపాధి కోసం కృషి చేస్తామని త్వరలోనే వారికోసం ఓ ప్రణాళిక రూపొందిస్తామని రాష్ట్ర వైద్యా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. అందోల్ జోగిపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన జోగిపేటలోని 11 ,12 ,13 ,15,16,17,వార్డులలో ఎన్నికల ప్రచారం చేశారు. అనంతరం మాట్లాడుతూ ఆయా వార్డులలోని మహిళలు ఉపాధి కోరుతున్నారని వారికోసం అందోల్ ప్రాంతంలో ఉన్న 1141 సర్వేనెంబర్ 80 ఎకరాల భూమి కోర్టులో నడుస్తున్నందున అది క్లియర్ కాగానే వారి ఉపాధి కోసం ఓ కర్మాగారం ఏర్పాటు చేస్తామన్నారు.అలాగే మహిళలు యువకులు జాబులపై ఆధారపడకుండా స్వయం శక్తిపై ఆధారపడాలన్నారు. దాని కోసం నన్ను ఏం అడిగినా సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఆయన వెంట జోగిపేట మార్కెట్ చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి,మార్క్ ఫైట్ డైరెక్టర్ ఎస్ జగన్ మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి,సురేందర్ గౌడ్,డాకూరి శివశంకర్,చిట్టి బాబు,రంగసురేష్ పట్లోళ్ల ప్రవీణ్, గూడెం మల్లయ్య ఆయా వార్డులలో కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళ సమైక్య భవనానికి భూమి పూజ



**వాస్తవం : తంగళ్ళపల్లి**

రాజన్న సిరిసిల్ల జిల్లాతంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఈజీఎస్ నిధుల ద్వారా మహిళ సమైక్య భవనానికి 10 లక్షల రూపాయలు మంజూరు కాగా భవన నిర్మాణానికి సర్పంచ్ మోర లక్ష్మీరాజ్యం భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆసాని శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్, ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, నాయకులు లింగాల భూపతి ఆసాని సత్యనారాయణ రెడ్డి,గ్రామపంచాయతీ పాలకవర్గం,ఏపిఎం చంద్రయ్య,ఈసీ రాజనర్సు,సీసీలు తిరుపతి,పరశురాములు,మహిళ సమైక్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రామాబాయి 128వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి గ్రామంలో బాబాసాహెబ్ అంబేద్కర్ సతీమణి మాతా రామాబాయి 128వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ రూపకల్పనకు ప్రత్యక్ష కారణం మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కాగా, పరోక్షంగా ఆయన తల్లి సమానమైన త్యాగశీలి మాతా రామాబాయి అని వక్తలు పేర్కొన్నారు. తరతరాల దళిత, బడుగు, బలహీన వర్గాల పిల్లల భవిష్యత్తు కోసం తన సొంత కుటుంబాన్ని కూడా త్యాగం చేసిన మహనీయురాలు రామాబాయి అని కొనియాడారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ యువజన యూత్ అధ్యక్షుడు గడ్డమీది సాయి చంద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాచర్ల గొల్లపల్లి గ్రామ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్, గుర్రాల రాజి రెడ్డి, స్వేరోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల మహేష్ గౌడ్, 9వ వార్డు సభ్యుడు పాశం హరీష్, స్వేరోస్ జిల్లా ఉపాధ్యక్షుడు మారుపాక హరీష్ హాజరయ్యారు.అలాగే ముద్రకోళ్ల సాయి ప్రేమ్, పందిర్ల సుధాకర్ గౌడ్, ఎండీ జబ్బార్,ఫీల్డ్ అసిస్టెంట్ అందే చందయ్య,శ్రీనివాస్,తీగల ప్రకాష్ గౌడ్,అంబేద్కర్ యువజన సంఘ అధ్యక్షుడు పసుల బాలకిషన్,పాశం అశోక్,పుట్టి సన్నీ,కొర్రి ప్రణయ్,అందే సురేష్,పాశం సాగర్,బండి సత్తయ్య, పెంద్యాల లక్ష్మి నర్సయ్య,అందే సమూయేల్,అందే దేవచంద్రమ్,ఎండీ షాకీర్,అందే లింగం తదితరులు పాల్గొన్నారు. వక్తలు మాతా రామాబాయి జీవిత త్యాగాలు నేటి యువతకు ఆదర్శమని, మహిళలు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు.

## 16వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

**కాంగ్రెస్ అభ్యర్థి పట్లోళ్ల శీను**



**వాస్తవం : అందోల్**

16వ వార్డు అభివృద్ధికి నిరంతర కృషి చేస్తానని ఏ సమస్య ఉన్న అతను దృష్టికి తీసుకురావాలని అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని 16వ వార్డు కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి పట్లోళ్ల శ్రీను అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఇంటింటి ప్రచారం చేసి మాట్లాడారు. వార్డ్ లో ఎన్నో సమస్యలు ఉన్నాయని వాటిని గెలిచిన వెంటనే పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికే నాకు తోచిన సహాయం వాడుకు చేశానని, ఇంకా ఎంతో అభివృద్ధికి పాటు పడతానని ఈసారి నన్ను వాడు ప్రజ లు ఆశీర్వదించి గెలిపించాలని తెలిపారు ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు సత్యమప్ప,రమేషప్ప,రవప్ప,సత్యం,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం అందజేత

**మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**

**వాస్తవం : చందుర్తి**



చందుర్తి మండలం కిష్టంపేట గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన నాగుల మహేష్ (32) అనారోగ్యంతో శనివారం ఉదయం మరణించడంతో దహన సంస్కారాలకు కూడా డబ్బులు లేక దాతల సహాయంకోసం ఎదురుచూస్తున్న విషయం మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ దృష్టికి రాగానే మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు వెంటనే స్పందించి ట్రస్ట్, ఇతర వాట్సాప్ గ్రూపులో పోస్ట్ చేయగా దాతలు రూ.10వేలు వరకు విరాళాల రూపంలో అందించడంతో ఈ రూపాయలను శనివారం సాయంత్రం కిష్టంపేట కి వెళ్లి మృతుని అన్న నాగుల రవి అందజేశారు.ఇంకా ఎవరైనా దాతలు నిరుపేద కుటుంబానికి సహాయం అందించాలనుకునే వారు ట్రస్ట్ ఫోన్ నంబర్ 8985588060 కుఅందించినట్లయితే వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరుగుతుందని మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్, సభ్యులు పొలాస రాజేందర్,కిష్టంపేట సర్పంచ్ మొకినపల్లి దేవరాజు,గసికంటి రాములు,గంగుల నాగమల్లేశం,లక్ష్మారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువు సుందరీకరణకు పనులు షురూ

**కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్**

**వాస్తవం : ఉప్పల్**



నాచారం డివిజన్ హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువును ఉప్పల్ నల్లచెరువుల సుందరీకరించే పనులను తొందరలోనే ప్రారంభించినట్లు కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తెలియజేశారు.రూ,30కోట్ల సుందరీకరణకు సంబంధించిన డిజైన్లు డ్రాయింగ్‌ల కొరకు కాంట్రాక్టు ఏజెన్సీ వారు సర్వే నిర్వహించారు.ముందుగా చెరువులోకి మురుగునీరు వెళ్లకుండా డైవర్షన్ నాలా నిర్మిస్తారని తర్వాత చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ సైకిలింగ్ ట్రాక్ గ్రీనరీ డెవలప్మెంట్ ఓపెన్ జిమ్ లు చెరువు మధ్యలో ఐలాండ్ ఇలా పెద్ద ఎత్తున సుందరీకరణ పనులు చేయనున్నట్లు కార్పొరేటర్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్,హెచ్ఎంటి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జనార్ధన్ యాదగిరి రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కట్ట బుచ్చన్న గౌడ్,చంద్రశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# సిసి కెమెరాలను ప్రారంభించిన సిఐ

**వాస్తవం : కోనరావుపేట**



కోనరావుపేట మండలంకొండాపూర్ గ్రామంలోని శ్రీ పెద్దమ్మ గుడిలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎనిమిది సిసి కెమెరాలను శనివారం చందుర్తి సిఐ జి వెంకటేశ్వర్లు కోనరావుపేట ఎస్ఐ కె ప్రశాంత్ రెడ్డి సమక్షంలో ప్రారంభించినరు. ఈ సందర్భంగా సిఐ జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... నేరాల నియంత్రణకు, పరిశోధనకు సిసి కెమెరాల ఉపయోగం గురించి తెలిపారు.గుడిలో సిసి కెమెరాల ఏర్పాటుకి కృషి చేసిన ముదిరాజ్ సంఘాన్ని అభినందించారు. ఈ విధంగా గ్రామాల్లోని సంఘాలు,గ్రామ పెద్దలు ముందుకు వచ్చి వారి వారి గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి నేరాల నియంత్రణకు కృషి చేయవాల్సిందిగా తెలిపారు.

# పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలి

**జిల్లా ఇంచార్జి కలెక్టర్,**
**జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**
**సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయంలో ఫెసిలిటేషన్ కేంద్రం పరిశీలన**

**వాస్తవం: సిరిసిల్ల**



మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో విధులకు హాజరయ్యే వారు పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు.సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ శనివారం పరిశీలించారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ కోసం సిద్ధం చేసిన ఫారాలను పరిశీలించారు. అక్కడ ఉన్న సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.సిరిసిల్ల,వేములవాడ మున్సిపల్ కార్యాలయాల్లో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాలు అందుబాటులో ఉంటాయని,8వ తేదీ ఆదివారం కూడా ఓటు హక్కు వినియోగించుకో వచ్చని స్పష్టం చేశారు.పోస్టల్ బ్యాలెట్ వినియోగించు కునేవారు సంబంధిత ఫారాలు అన్నిజత చేసి తమ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్ అనుమతి లేదని స్పష్టం చేశారు.పరిశీలనలో నోడల్ అధికారి లక్ష్మీరాజం, తహసీల్దార్ మహేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా మట్టి తరలింపు



**వాస్తవం : రామడుగు**

కరీంనగర్ జిల్లా రామడుగు మండలం కొక్కరకుంట గ్రామంలో ఉపాధి హామీ పథకం నిధులలో భాగంగా త్రవ్వకాలు జరిపిన మట్టిని,గ్రామ ప్రజల సౌకర్యార్థం ఉపయోగించే మట్టిని మాజీ సర్పంచ్ పుమ్మెంతల అభిషేక్ రెడ్డీ అక్రమంగా తన స్వంత పనులకు వాడుకున్నాడని అభియోగం వచ్చినందున రామడుగు ఎంపిడివోకి దరఖాస్తు ఇవ్వడం జరిగింది. భవిష్యత్తులో ఇటువంటి పరిణామాలు మళ్లీ పునరావృతం కాకుండా సదరు వ్యక్తిలపై చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**వాస్తవం : మంథని**



సిఐటియు ఆధ్వర్యంలో శనివారం మంథని మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చిన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని,గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసేసి దాని స్థానంలో వి బి జి రామ్ జి పథకాన్ని తీసుకురావడం జరిగిందని దీన్ని రద్దుచేసి జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని కొనసాగించాలని 2025 విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని విత్తన చట్టాన్ని రద్దు చేయాలని తదితర డిమాండ్ల సాధన కోసం ఈనెల 12న దేశవ్యాప్త సమ్మె జరగనుందని దానిలో భాగంగా ఫిబ్రవరి 12న మంథని మండల కేంద్రంలో జరిగే ర్యాలీ ప్రదర్శనలో ఉద్యోగ కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బూడిద గణేష్, మల్లేష్,చందు,గట్టయ్య,శ్రావణ్ అర్జున్,రాజయ్య,భాగ్య, పోచమ్మ పాల్గొన్నారు.

**రగుడు ఎస్ ఎస్ టి చెక్‌పోస్ట్ వద్ద**

## రూ.2 లక్షల నగదు సీజ్

**వాస్తవం : సిరిసిల్ల**



సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం భారీగా నగదు పట్టుబడింది.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రగుడు వద్ద ఏర్పాటు చేసిన ఎస్ఎస్ టి చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో జగిత్యాలకు చెందిన అనందుల శ్రీనాథ్ అనే వ్యక్తి తన కారులో తరలిస్తున్న రూ.2,00,000 నగదును పోలీసులు గుర్తించారు.సదరు నగదుకు సం బంధించి ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో ఎస్ఎస్ టి బృంద ఇన్‌చార్జ్ మీర్జా అఫజల్ అహ్మద్ బేగ్ పంచుల సమక్షంలో ఆ మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి తదుపరి విచారణ జరుపుతున్నట్లు సిరిసిల్ల టౌన్ సిఐ కె.కృష్ణ తెలిపారు.

# 'ఎప్‌స్టీన్ ఫైల్స్' భారత మీడియా మౌనం

ప్రపంచ రాజకీయ, ఆర్థిక, సామాజిక వర్గాలపై తీవ్ర ప్రభావం చూపిన అంశాల్లో ఇటీవలి కాలంలో 'ఎప్ స్టీన్ ఫైల్స్' ఒకటి. లైంగిక దోపిడీ, బాలల అక్రమ రవాణా, శక్తివంతుల రహస్య నెట్‌వర్కులు, న్యాయవ్యవస్థల వైఫల్యాలు ఇవన్నీ ఒకేచోట బయటపడటమే ఈ ఫైల్స్‌ను అంతర్జాతీయంగా సంచలనంగా మార్చాయి. అమెరికా నుంచి యూరప్ వరకూ మీడియా, పౌరసంఘాలు, మానవ హక్కుల సంస్థలు ఈ అంశాన్ని తీవ్రంగా చర్చిస్తున్నాయి. కానీ అదే సమయంలో, భారతీయ ప్రధాన మీడియా ఈ విషయంలో చూపుతున్న మౌనం అనేక ప్రశ్నలకు తావిస్తోంది.

అమెరికాలో జెఫ్రీ ఎప్ స్టీన్ అరెస్టు, ఆపై అతని అనుమానాస్పద మరణం జరిగినప్పటి నుంచే అనుమానాలు మొదలయ్యాయి. కానీ తాజాగా బయటకు వచ్చిన కోర్టు డాక్యుమెంట్లు, సాక్ష్యాలు, ఈమెయిల్స్, ప్రయాణ వివరాలు 'ఎప్ స్టీన్' ఒక వ్యక్తి మాత్రమే కాదని, అతడు కేంద్రంగా పనిచేసిన ఒక విస్తృతమైన శక్తివంతుల వలయం ఉందని ప్రపంచానికి స్పష్టంచేశాయి. రాజకీయ నాయకులు, బిలియనీర్లు, కార్పొరేట్ అధినేతలు, హాలీవుడ్ ప్రముఖులు ఇలా అనేక రంగాలలో ప్రముఖుల పేర్లు ఈ ఫైల్స్‌లో ప్రత్యక్షంగానో లేదా పరోక్షంగానో ప్రస్తావనకు రావడం అమెరికా సమాజాన్ని ఉలిక్కిపడేలా చేసింది.

అమెరికా, బ్రిటన్ వంటి దేశాల్లో ప్రధాన పత్రికలు దీనిపై లోతైన కథనాలు రాశాయి. 'న్యూయార్క్ టైమ్స్', 'ది గార్డియన్', 'వాషింగ్టన్ పోస్ట్' వంటి పత్రికలు ఈ ఫైల్స్‌ను న్యాయవ్యవస్థ పారదర్శకత, ధనిక--పేద మధ్య న్యాయ అసమానతకు ఉదాహరణగా విశ్లేషించాయి. పౌర హక్కుల కార్యకర్తలు "ఇది కేవలం లైంగిక నేరాల అంశం మాత్రమే కాదు; అధికారాన్ని దుర్వినియోగం చేసే గ్లోబల్ ఎలైట్ వ్యవస్థను బయటపెట్టే క్షణం"గా అభివర్ణించారు. సామాజిక మాధ్యమాల్లో బాధితులకు న్యాయం ('జస్టిస్ ఫర్ విక్టిమ్స్') అనే నినాదం ప్రపంచవ్యాప్తంగా వినిపించింది.


యూరప్‌లోనూ ఇదే స్పందన కనిపించింది. ఫ్రాన్స్, జర్మనీ వంటి దేశాల్లో ఎప్ స్టీన్ వ్యవహారం మహిళల భద్రత, బాలల రక్షణపై ఉన్న చట్టాల ప్రభావాన్ని పునఃపరిశీలించాల్సిన అవసరాన్ని గుర్తు చేసింది. ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థలు కూడా మానవ అక్రమ రవాణా వ్యతిరేక చర్యల్లో అంతర్జాతీయ సహకారం ఎంత కీలకమో ఈ ఉదంతం చూపించిందని వ్యాఖ్యానించాయి.

ఇంతటి ప్రపంచ చర్చ జరుగుతున్నప్పటికీ, భారతీయ ప్రధాన మీడియా మాత్రం ఈ అంశాన్ని పక్కన పెట్టినట్టే కనిపిస్తోంది. కొద్ది ఆన్‌లైన్ పోర్టల్స్ లేదా స్వతంత్ర జర్నలిస్టులు తప్ప, టెలివిజన్ చర్చలు గానీ, ప్రధాన పత్రికల ఫ్రంట్ పేజీలు గానీ 'ఎప్ స్టీన్ ఫైల్స్'ను గంభీరంగా తీసుకున్న దాఖలాలు చాలా తక్కువ. దీనికి కారణం ఏమిటన్న ప్రశ్న సహజంగా తలెత్తుతుంది. అంతర్జాతీయ శక్తివంతులతో సంబంధాలున్నాయన్న భయం? లేక దేశీయ రాజకీయ అజెండాలకు సరిపోని విషయం కావడమేనా?

భారతీయ మీడియా మౌనం మరింత ఆందోళన కలిగించేది మరో కోణంలో. ఈ ఫైల్స్‌లో భారతీయులకు సంబంధించిన పరోక్ష ప్రస్తావనలు, వ్యాపార సంబంధాలపై వచ్చిన వార్తలు కూడా పూర్తి స్థాయిలో చర్చకు రాలేదు. ప్రపంచీకరణ యుగంలో, గ్లోబల్ ఎలైట్ నెట్‌వర్కులు దేశ సరిహద్దులను లెక్కచేయవు. అటువంటి సందర్భంలో "ఇది మన విషయం కాదు" అన్న నిర్లక్ష్యం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం.

'ఎప్ స్టీన్ ఫైల్స్' ప్రపంచానికి ఒక కఠినమైన నిజాన్ని చెబుతున్నాయి 'ధనం', 'అధికారం' కలిసినపుడు 'న్యాయం' ఎంత సులభంగా అణచివేయబడుతుందో. 'న్యాయ వ్యవస్థలు', 'మీడియా', 'ప్రభుత్వాలు' నిజంగా స్వతంత్రంగా పనిచేయకపోతే, బాధితుల గొంతులు ఎంత సులభంగా మూగబోయే అవకాశముందో ఈ ఉదంతం చూపించింది. అందుకే పాశ్చాత్య దేశాల్లో ఇది కేవలం స్కాండల్‌గా కాకుండా, ఒక వ్యవస్థాపక వైఫల్యంగా చర్చకు వచ్చింది.

145 కోట్ల జనాభా ఉన్న భారత దేశం వంటి ప్రజాస్వామ్య దేశంలో మీడియా పాత్ర మరింత కీలకం. ప్రపంచంలో ఎక్కడ ఏం జరిగినా, మానవ హక్కులకు సంబంధించిన



అంశాలపై ప్రశ్నలు వేయడం, ప్రజలను అవగాహన కల్పించడం మీడియా బాధ్యత. 'ఎప్ స్టీన్ ఫైల్స్'పై భారతీయ మీడియా మౌనం, నిజా

**అభిప్రాయం**

నికి మన మీడియా ప్రాధాన్యతలను, దాని స్వతంత్రతను, దాని ధైర్యాన్ని ప్రశ్నించే అంశంగా మారింది.

**ఈ ఫైల్స్ మనకు ఒక హెచ్చరిక**

న్యాయం ధనికుల ఇంటి ద్వారంలో ఆగిపోకూడదు. బాధితుల కథలు దేశాల సరిహద్దులు దాటినా, మన మనసుల్లో ప్రతిధ్వనించాలి. ప్రపంచం ఈ స్కాండల్‌ను ఒక మలుపుగా తీసుకుంటే, భారత సమాజం మాత్రం దానిని "చూసి కూడా చూడనట్టు"గా మౌనంగా ఉండటం భవిష్యత్తుకు మంచిది కాదు. ప్రజాస్వామ్యంలో విజ్ఞానం, వివేచన గల మేధావులు సైతం మౌనంగా ఉండటం కూడా ఒక రాజకీయ వైఖరే కావచ్చు.కానీ అది అతిపెద్ద ప్రజాస్వామిక దేశం అయిన భారత్‌కు క్షేమకరం కాదు. మన దేశంలో మీడియా అది ఎవరికి అనుకూలంగా పనిచేస్తుందో మనం ఆలోచించాల్సిన సమయం ఇదే.



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496

# ఫోరెన్సిక్ ల్యాబ్‌లో అగ్నిప్రమాదం..

**కీలక ఫైళ్లు, 40-50 కంప్యూటర్లు దహనం**

**కాలిబూడిదైన పేపర్ ఎవిడెన్స్‌లు, ఇతర ఆధారాలు**

హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలోని తెలంగాణ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీలో శనివారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ల్యాబొరేటరీలోని మొదటి అంతస్తులో అగ్నిప్రమాదం చోటు చేసుకోవడంతో పలు కీలక ఫైళ్లు, కంప్యూటర్లు, హార్డ్‌డిస్క్‌లు అగ్నికి ఆహుతి అయినట్టు అగ్నిమాపక శాఖ అధికారులు ధ్రువీకరించారు. నాంపల్లి పోలీస్‌స్టేషన్‌కు ఆనుకొని ఉన్న ఈ ల్యాబ్ మొదటి అంతస్తులో వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకొన్న వస్తువులను భద్రపరిచే విభాగంలో మంటలు లేచాయి. ఉదయం సరిగ్గా 10.20 గంటలకు అగ్నిమాపకశాఖ అధికారులకు ఫైర్‌కాల్ రావడంతో.. వారు హుటాహుటిన అక్కడికి చేరుకొని మంటలను ఆర్పడం ప్రారంభించారు. దాదాపు రెండున్నర గంటల పాటు శ్రమించి.. మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఒక రోబో ఫైరింజన్, ఐదు అగ్నిమాపక వాహనాల ద్వారా మంటలను ఆర్పారు. ఈ ప్రమాదం తెలిసిన వెంటనే ఖైరతాబాద్ జోన్ డీసీపీ శిల్పవల్లి, అగ్నిమాపక శాఖ డీఎఫ్‌వో శ్రీరామ్‌దాస్ ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ఈ అగ్నిప్రమాదంలో పలు కీలక కేసులకు సంబంధించిన 40-50 వరకూ కంప్యూటర్లు అగ్నికి ఆహుతయ్యాయని అగ్నిమాపకశాఖ అధికారులు తెలిపారు. వీటితోపాటు తెలుగు రాష్ట్రాల్లో కీలకంగా భావిస్తున్న పలు కేసులకు సంబంధించిన పేపర్ ఎవిడెన్స్‌లు కూడా కాలిబూడిదయ్యాయని అంటున్నారు. ఇప్పటికే పలు కేసుల్లో నిందితులను నేరస్తులుగా తేల్చిన అనేక సాక్ష్యాధారాలు సైతం ఆ మంటల్లోనే కాలిపోయాయని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

వివిధ కేసులకు సంబంధించి అక్కడికి తీసుకొచ్చిన హార్డ్‌డిస్క్‌లు, పెన్‌డ్రైవ్‌లు, ఇతర ఆధారాలు, సెల్‌ఫోన్లు, కొన్ని రేప్ కేసుల్లో సేకరించే ఆధారాలు, డీఎన్ఏలు వంటివి కూడా కాలిపోయాయని అంటున్నారు. ఇక కొన్ని కోట్ల రూపాయల విలువైన ఫోరెన్సిక్ సైన్స్ యంత్ర సామగ్రి కూడా కాలిపోయి ఉంటుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం కాలిపోయిన వాటిని రీక్రియేట్ చేయలేమని, వాటిని మళ్లీ సేకరించడం పోలీసులకూ పెద్ద సవాల్ అని ఫోరెన్సిక్ సిబ్బంది చెప్పున్నారు.ప్రమాద స్థలాన్ని పరిశీలించిన ఖైరతాబాద్ జోన్ డీసీపీ శిల్పవల్లి మాట్లాడుతూ.. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఫోరెన్సిక్ ల్యాబ్‌లో మంటలు చెలరేగి



ఉంటాయని పేర్కొన్నారు. ఉదయం 10.20 తర్వాత సమాచారం రావడంతో హుటాహుటిన వచ్చామని చెప్పారు. నేర పరిశోధనకు సంబంధించిన పలు ఫైళ్లు, సాక్ష్యాధారాలు, ల్యాబొరేటరీ మొత్తం ఇక్కడి నుండే ఆపరేషన్ జరుగుతుందని తెలిపారు. అగ్నిప్రమాదం జరిగిన మొదటి అంతస్తులోనే పలు కీలక కేసులకు సంబంధించిన కంప్యూటర్స్ ఉంటాయని వెల్లడించారు. ఈ ప్రమాదంలో ఏమి కాలిపోయాయో స్పష్టత లేదని అన్నారు.ఐదు ఫైరింజన్ల సహాయంతో పూర్తిగా మంటలను అదుపులోకి తీసుకొచ్చామని చెప్పారు. ఈ ప్రమాదంలో గాయపడిన వార్డ్‌బాయ్ కృష్ణను 108 ద్వారా హాస్పిటల్‌కు తరలించామని తెలిపారు. అగ్నిప్రమాదం జరిగిన వెంటనే వార్డ్‌బాయ్ మంటలను ఆర్పేందుకు ప్రయత్నించాడని అంటున్నారు. మొదటి అంతస్తులో ప్రమాదం జరిగిన సమయంలో నలుగురు ఉద్యోగులు మంటలను గమనించి సురక్షితంగా బయటికి వచ్చారని, ఎలాంటి ప్రాణనష్టమూ జరగలేదని చెప్పారు.